

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 6 ఆగస్టు 2025

పేజీలు 12




## యుక్త వయస్సులో

# గుండె వేదన

- ప్రశాంతత లేని జీవితాలు..
- యుక్త వయస్సులోనే గుండెపోట్లు..
- ఆకస్మికంగా మృతి చెందుతున్న యువత..
- 25 నుంచి 40 ఏళ్లలోపు వారిలోనే అధికంగా గుండె సమస్యలు..
- జీవనశైలి మార్పులే కారణం..
- ఆహారంలో అంతా కల్తీనే.
- సరైన నిద్ర లేకపోవడం ప్రధాన కారణం..
- శరీరానికి సరైన ప్రశాంతత లేకపోవడం..





**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్:** గుండెపోటు అంటే ఒకప్పుడు 60 ఏళ్లు దాటిన వారికి మాత్రమే వచ్చేది. కానీ ఇప్పుడు పాతికేళ్ల వయస్సు వారికీ వస్తోంది. ఇటీవల కాలంలో పట్టణాలు, నగరాలు, గ్రామాల్లో యువత గుండెపోటుతో మృతి చెందుతున్నారు. జీవనశైలి లో మార్పులు, వ్యాయామం లేకపోవడం, మితిమీరిన ఆహారపు అలవాట్లు, దుర అలవాట్లే ఈ పరిస్థితికి కారణమని వైద్యులు చెబుతున్నారు. బాధితుల్లో 5 శాతం యువత తిరుపతి లో ఉన్న స్విమ్స్, రుయా ప్రభుత్వ వైద్యశాలలోని క్యాజు వాలిటీకి ఇటీవల గుండెపోటుతో చికిత్సకు వచ్చేవారి సంఖ్య ఎక్కువైంది. ఇందులో కొందరు ఆసుపత్రికి వచ్చేలోపు, మరికొందరు చికిత్స పొందుతూ మృతి చెందుతున్నారు. ఇంకొందరు కార్డియాలజీ విభాగా నికి ఆపరేషన్ కు వెళ్తున్నారు. ఇలా కార్డియాలజీ విభాగానికి గత సంవత్సరం రోజుల్లో ఓపీకి వేల సంఖ్య లో గుండెజబ్బులతో చికిత్సకు రాగా కొంత మంది విభాగంలో చేరారు. ఇందులో కొంత మంది 25 నుంచి 40 ఏళ్ల వయస్సు వారే ఉండటం గమనార్హం. ఇదే పరిస్థితి తిరుపతి నగరంలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నెలకొంది. ఆయా ఆసుపత్రులకు ఒక్కో దానికి ప్రతిరోజూ రోజుకు సగటున 10 నుంచి 20 మంది కి పైగా గుండె జబ్బులతో చికిత్స పొందుతున్నారు. జిల్లాలో 10 శాతం మంది ప్రజలు

మిగతా 2లో..





## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా

# పవిత్రోత్సవాలు

8లో







# అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్లు జారీ చేయాలి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కింగు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్లు జారీ చేయడంలో అనవసర జాప్యం చేస్తున్నదనిఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు గల్లా సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు జర్నలిస్టు డిమాండ్ డే సందర్భంగా సమస్యలపై తహశీల్దార్ శివరామ సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు నిబంధనలతో, అసంబద్ధ నియమాలతో కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం జర్నలిస్టులను తీవ్రంగా వేధించింది. దాంతో అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లేకపోవడమే కాకుండా వారికి హెల్త్ కార్డ్ పొందే అవకాశాన్ని కూడా కోల్పోయారు. గత ప్రభుత్వం అమలు చేసిన అడ్డగోలు నియమాలను సవరించి పనిచేస్తున్న



జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు జారీ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇంతవరకూ అక్రెడిటేషన్ నియమాల సవరణకు సంబంధించిన కొత్త జీవో విడుదల కాలేదు. మరోసారి గడువు పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జర్నలిస్టుల సర్వీసును, వయసును, విధినిర్వహణ ద్వారా సమాజానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని, విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించాలన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని తహశీల్దార్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సభ్యులు సోమనాథ్ రెడ్డి, లీలాకృష్ణ, కన్నయ్య, మనోహర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, సురేష్, శంకర్, చంద్రశేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు చౌడప్ప భూములు కబ్జా కాలేదు?

**వి.కోట, మేజర్‌న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వి.కోటకు చెందిన రైతు చౌడప్ప భూముల విషయమై మంగళవారం పలమనేరు ఆర్డిఓ భవాని విచారణ చేపట్టారు. తహసీల్దార్ ఉదయ్‌సంతోష్, మండల సర్వేయర్, ముదరందొడ్డి పంచాయతీకి చెందిన వీఆర్వో క్షుణ్ణంగా చౌడప్పకు సంబంధించిన రెండు ఎకరాలు భూములను పరిశీలించారు. ఆత్మహత్య చేసుకున్న చౌడప్ప తనకున్న రెండు ఎకరాలు పొలంలో పక్క రైతు దౌర్జన్యం చేస్తున్నాడని ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చిన న్యాయం జరగలేదని ఆవేదనతో క్రిమిసంహారక విషం సేవించడం మనకందరికీ తెలిసినదే. మంగళవారం ఆర్డిఓ భవాని సమక్షంలో భూముల విషయమై ఏ రిజిస్టర్,ఆర్ ఓ ఆర్,ఓల్డ్



అడంగల్, మరియు అన్ని రెవెన్యూ రికార్డులు నందు రెండు ఎకరాలు పొలములకు సంబంధించిన సర్వే నంబర్లు విస్తీర్ణలు ఉన్నాయి. మండల సర్వేయర్ ఇచ్చిన రిపోర్టు మేరకు నడమంత్రం గ్రామానికి చెందిన చౌడప్పకు రెండు ఎకరాల భూమిలో ఎవరు కబ్జా చేయలేదని రిపోర్టులను ఆర్డీవోకు సమర్పించారు. ఎవరైతే 62 సెంట్లు ఆక్రమణ చేసుకున్నాడని అభియోగం చేస్తున్న రైతును తాసిల్దార్ కార్యాలయంలో విచారించగా చౌడప్పకు ఎప్పుడు రిజిస్టర్ అయినదో ఆ రోజే తనకు కూడా పలమనేరు రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్లను ఆర్డీవోకు సమర్పించారు.పలమనేరు సబ్ రిజిస్టర్ కార్యాలయం ద్వారా కొన్ని రికార్డులు కోరామని, వచ్చిన వెంటనే సంపూర్ణంగా న్యాయం చేస్తామని పలమనేరు ఆడివో తెలిపారు.

## కర్ణాటక హొూమ్ మినిస్టర్ డా.జి.పరమేశ్వర్‌కి సాధర స్వాగతం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్ర హొూమ్ మినిస్టర్ డాక్టర్ జి.పరమేశ్వర్ మంగళవారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఆయనకు అమ్మవారి ఆలయం ఎదుట తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు సాధన స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, ఏఐసీసీ బీసీ సెల్ కన్వీనర్ కంభంపాటి మురళీకృష్ణ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జునలు తదితరులు పాల్గొన్నారు.

## దేశమ్మ తల్లికి నోట్లుతో ధనలక్ష్మిదేవి అలంకరణ



**నగరి, మేజర్ న్యూస్:** నేత్ర ప్రధాయిని క్షేత్రము శ్రీ దేశమ్మ దేవస్థానం (హిందూ దేవాలయ శాఖ) టీఆర్ కండ్రిగ నగరి మండలం చిత్తూరు జిల్లా ఆడి ఉత్సవము సందర్భంగా మూడో మంగళవారము 05 08 2025 మూల విరాట్ కు చందన అలంకరణతో పాటు ?నోట్లతో కూడా అలంకరించారు, అదేవిధంగా ఉత్సవ విగ్రహానికి ధనలక్ష్మి దేవి అలంకరణ సుమారు ఒక లక్ష యాభై వేల నోట్ల రూపాయలుతో జోడించి అంగరంగ వైభవంగా టి ఆర్ కండ్రిగ లో నివాసం ఉన్న మేస్త్రి శేఖర్ విమల దంపతులు సుమారు 28 సంవత్సరాలుగా అమ్మవారికి ధనలక్ష్మి అలంకరణ అత్యంత వైభవముగా చేస్తున్నారు, అమ్మవారి అలంకరణ తిలకించుటకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు, ఈ సందర్భంగా దంపతులిద్దరూ మాట్లాడుతూ మీకు తోచిన విధంగా అమ్మవారికి మీరు కూడా సేవ చేయాలని అమ్మవారి కృపా కటాక్షం పొందాలని కోరుతున్నాము అని తెలియజేశారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బైరెడ్డి పల్లి సింగిల్ విండో కార్యవర్గం

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డిని పలమనేరు మండలం బైరెడ్డిపల్లి సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు మంగళవారం సన్మానించారు. బైరెడ్డి పల్లి సింగిల్ విండో చైర్మన్ గా నాగరాజు, డైరెక్టర్లుగా దివాకర్ రెడ్డి, విశ్వనాథ్ గౌడ్ లు నియమితులయ్యారు. దీంతో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల నాయకులు కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం శెట్టి, రఘు చంద్ర గుప్తా, భువన చంద్ర గౌడ్, గోవిందస్వామి,శేషు,మంజునాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, అరుణ్ పాల్గొన్నారు.



# జిల్లాలో మిషన్ వాత్సల్య కింద 21 మందికి సహకారం

- తల్లిదండ్రులను కోల్పోవడం భరించరాని లోటు కష్టాలను దాటి ముందడుగు వేయండి భవిష్యత్తు బాగుంటుంది
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** కోవిడ్ మహమ్మారి బారినపడి తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు భరోసా కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తున్నాయని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో మిషన్ వాత్సల్యలో భాగంగా బాధితులు వారి సంరక్షకులతో జిల్లా కలెక్టర్ ఐ సి డి ఎస్ పి డి ,వెంకటేశ్వరి తో కలసి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ మహమ్మారి కారణంగా తల్లిదండ్రులు ఇరువురినీ కోల్పోయిన 21 మంది పిల్లలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని, వీరికి ఒక్కొకరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రూ.20 లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. మిషన్ వాత్సల్య ద్వారా బాధిత పిల్లల ఆరోగ్యం, విద్య, తదితర అంశాల పై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన లోటు తీర్చలేనిదని, కష్టాలను అధిగమించి ముందుకు వెళితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. బాధితుల సంరక్షకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలన్నా ప్రభుత్వానికి నివేదించి సహకారం అందిస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఐ సి డి ఎస్ అధికారులను, జిల్లా కలెక్టర్ ను కలవవచ్చన్నారు. బాధితుల సాధికారతకు ప్రభుత్వం తోడుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగదు జమ చేసిన పోస్ట్ ఆఫీసు పాస్ బుక్ లను బాధితులకు అందజేశారు. ప్రభుత్వం అందించిన సహకారంతో బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని తెలిపారు.

## నిరుద్యోగ యువతీ యువకులలకు శిక్షణ



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రం లోని నిరుద్యోగ యువతి యువకుల శిక్షణ,ఉద్యోగ ఉపాధి కల్పనా నిమిత్తము,రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గములలో "స్కిల్ హబ్ "లను స్థాపించింది. మన పలమనేరు నియోజకవర్గంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఎస్ వి సి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, పలమనేరు ప్రాంగణములో స్కిల్ హబ్ ను స్థాపించి కళాశాలలోని స్కిల్ హబ్ నందు ఆఫీస్ అసిస్టెంట్ అర్హత: ఎస్ ఎస్ సి%-% ఎనీ డీగ్రీ కోర్సును స్థానిక నిరుద్యోగ యువతి యువకులకు ఉచితముగా అందించ బడుతున్నాయి. రిజిస్ట్రేషన్ ఆఖరి తేదీ: 15-08-2025 ఈ కార్యక్రమము ద్వారా శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సర్టిఫికేట్ ఇప్పించబడును. కావున మన పలమనేరు నియోజకవర్గములోని యువతి యువకులకు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తద్వారా ఉపాధి పొందాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం.వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కొరకు ఈ నంబరును సంప్రదించగలరు. వి.సిసింద్రీ (o91 84658 30771), ఆసక్తిగల అభ్యర్థులు కళాశాల లో ని " స్కిల్ హబ్ " నందు విచ్చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ కొరకు మీ యొక్క ఆధార్ కార్డు,మార్క్స్ లిస్ట్ జెరాక్స్ లు అలాగేపాస్పోర్ట్ సైజ్ ఫోటో ను తీసుకురావలెను.

# ఆరుతడి పంటల సాగుతో అధిక దిగుబడులు

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఆరుతడి పంటల సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని చిత్తూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ ఎన్ఎఫ్ఎలు కవిత, మహేష్‌లు అన్నారు. మంగళవారం రొంపిచెర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో ఆరుతడి పంటగా వరి పంటను సాగు చేయాలని కోరారు. మండలంలో 269 మంది వరి సాగు చేసే రైతులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారికి 5 రోజుల పాటు శిక్షణ




ఇవ్వడం జరుగుతుందన్నారు. 5 గ్రామాల్లో రైతులు వరి పంట సాగు పై మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఆరుతడి పంటగా వరి పంటను సాగు చేయడం వలన అధిక దిగుబడి తో పాటు, తక్కువ ఖర్చు అవుతుందని తెలిపారు. తక్కువ నీటితో పంట సాగు పూర్తి అవుతుందన్నారు. రైతులు ఫీల్డ్ లో పైపులు అమర్చి నీళ్లు ఎలా ఉంచాలో కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నీరు ఎక్కువగా వరి పంటకు అందించడం వలన పంటకు తెగులు, రోగాలు వస్తాయని తెలిపారు. రైతులు దీనిని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ ఎఫ్ ఎం టీ ఎన్. రమేష్, ఎల్ 2 కోమల, ఎల్ 1 రెడ్డెమ్మ, ఐసీఆర్పీఎస్ సుధారాణి, రూపకళ, అనంతలక్ష్మీ, ఓబులేసు, రెడ్డమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన ర్యాలీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్)పై మంగళవారం ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. డిజిటల్ సేవలలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) ప్రజల చేతిలో ప్రభుత్వం అనే పోస్టర్ తో సేవలపై నినాదాలతో, అవగాహన కల్పిస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని,26 శాఖలకు చెందిన 530 కు పైగా సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచారని,వాట్సాప్ లో 9552300009 అనే నంబర్ కు హాయ్ చెప్పి అన్ని సేవలు హాయిగా పొందవచ్చన్నారు.మనమిత్ర-వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు ప్రతి నెల 5వ తేదీన అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించి, పూర్తి అవగాహన కల్పించాలని కూడా అధికారులను ఆదేశించారు.అవగాహన ర్యాలీలలో అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య, అధికారులు పాల్గొన్నారు.

## మల్లాం బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా పనిచేసి బదిలీపై వెళుతున్న శ్రీకాంత్ ను మంగళవారం బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పలువురు ఘనంగా సన్మానించారు. మూడు సంవత్సరాలుగా ఖాతాదారులకు అందుబాటు లో సేవలందించి అందరి దగ్గర మన్ననలు అందుకున్న శ్రీకాంత్ సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. బ్యాంక్ పరిధిలోని 32 గ్రామాల రైతులు,పొదుపు సంఘాలకు ఇబ్బందులు తలెత్తలేకుండా పనిచేశారని ప్రశంసలందుకున్న మేనేజర్ శ్రీకాంత్ ప్రభుత్వ పథకాల నగదును సకాలంలో లబ్ధిదారులకు చెల్లించడంలోనూ, పంట రుణాల వడ్డీ రాయితీ,మొండి బకాయిలను వన్ టైమ్ సెటిల్మెంట్లతో లబ్ధిదారులకు సేవలందించి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నరసింహం,క్షేత్రాధికారి సాయికృష్ణ, అటెండర్లు చలపతి,సందీప్ బిజినెస్ కార్స్పుండెంట్లు వై ఉదయ కుమార్,యం మునికృష్ణ,యం నందిని, మెసెంజర్ గోపాల్ రాజు,ఎపియం గున్నయ్య,విఓఏలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## కల్లూరులో నీటిగుంటలో పడి వ్యక్తి మృతి



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కల్లూరు పంచాయతీ పరిధిలోని శివాలయం పక్కన వున్న నీటిగుంటలో పడి వ్యక్తి మృతి చెందినట్లు గమనించి స్థానికులు మంగళవారం రెవెన్యూ అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వీఆర్వో అరుణ పోలీసులకు సమాచారం అందజేశారు, స్థానికులు సహాయంతో నీటి గుంటలో పడి ఉన్న వ్యక్తిని పరిశీలించగా మృతి చెందిన వ్యక్తి కల్లూరు గ్రామవాసి బల్లి చంద్రబాబు అని స్థానికులు తెలిపారు, మృతి చెందిన బల్లి చంద్రబాబుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, కుటుంబ వివరాలు మేరకు చేపలు పట్టుటకు నీటి వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు తెలిపారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పుట్టిన బిడ్డ కు తల్లిపాలు మొదటి టీకా



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** పుట్టిన బిడ్డకు తల్లిపాలు మొదటి టీకా అని పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వాణి శ్రీదేవి అన్నారు. రొంపిచెర్ల మండలం, బండ కింద పల్లి అంగన్వాడీ కేంద్రంలో మండల స్థాయి తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు తాగించాలని అన్నారు. తల్లి ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. అలాగే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లులు బిడ్డకు ఆరు నెలలు వ్యవధి వరకు తల్లిపాలు తాగించాలని సూచించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని తెలియజేశారు. బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రొంపిచెర్ల మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీషా, అంగన్వాడీ తహసీనా, గర్భవతులు బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలపై అవగాహన ర్యాలీ




**యాదమరి మేజర్‌న్యూస్:** జాతీయ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకుని మండల వైద్యాధికారి డా.అనిల్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ వారోత్సవాలలో వైద్యాధికారి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు నవజాత శిశువుకు ఎంతో అవసరమని చెప్పారు.తల్లి పాలలో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని తద్వారా శిశువుకు అంటువ్యాధులు ప్రబలకుండా అడ్డుకోవచ్చని అన్నారు.కానీ నేటి సమాజంలో బిడ్డకు జన్మనిస్తున్న తల్లులు తమ అందంపై శ్రద్ధ చూపిస్తూ శిశువు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పుట్టిన బిడ్డకు ఆరు మాసాలు వరకు పాలు ఇవ్వాలని అప్పుడే శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల ఉంటుందని అన్నారు.పాలు ఇవ్వకపోవడం వలన మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని ఒక అధ్యయనంలో తేలింది అని తెలిపారు.అనంతరం గర్భిణీలకు,బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై వివరించారు.ఈ కార్యక్రమములో సీహెచ్వో,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టల్ వసతి పెంపుకు కృషి చేస్తా

### - విద్యార్థులకు టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి హామీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు హాస్టల్ సీట్ల పెంపు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పెంచేందుకు కృషి చేస్తానని టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. సీటు పొంది హాస్టల్ వసతి లభించుగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసు కుని మంగళవారం కళాశాలను ఆయన సందర్శించారు. అనంతరం సుదూర ప్రాంతాల నుంచి హాస్టల్ వసతి కోసం లగేజీలతో కళాశాల ఎదుట నిరీక్షిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. హాస్టల్ వసతి కోసం వేచి ఉన్నామని రాయలసీమ జిల్లాల నుంచి విచ్చేసి తల్లిదండ్రులు తమ మొరను విన్నవించారు. టీటీడీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. అనంతరం నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థినులతో నేరుగా కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో అవసరమైన భవనాలు, నూతన కోర్సులపై టీటీడీ యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. హాస్టల్స్ లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామని, ఎంతో పేరుగాంచిన కళాశాలలో సీటు రావడం అదృష్టమని, విద్యార్థులు టీటీడీ కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుని మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఇందులో కళశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి, అధ్యాపకులు ఉన్నారు.

## పార్లపల్లి వద్ద వంతెన నిర్మించండి



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం ఉడతావారిపార్లపల్లి భారతమాల రహదారిపై రాక పోకలకు వీలుగా వంతెన నిర్మించాలని ఎన్‌హెచ్ఎఐ పిడిని కలసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం పిడిని కలసిన గ్రామస్తులు భారతమాల రహదారి నిర్మిణంతో పంచాయతీ రెండుగా విడి పోతుందని పేర్కొన్నారు. తొణుకులమాల పంచాయతీలోని ఉడతావారిపార్లపల్లి గ్రామం వద్ద క్రాస్ అవుతున్నట్లు తెలిపారు. రహదారి క్రాస్ అవుతున్న ప్రాంతంలో బాక్స్ టైపు వంతెన నిర్మించాలని కోరారు. ఇక్కడ వంతెన లేక పోవడం వలన నాలుగు కిలోమీటర్లు దూరం తిరిగి వెళ్లే విధంగా సర్వీస్ రహదారి వేస్తున్నారని అలా కాకుండా ఉడతావారిపార్లపల్లి వద్ద వంతెన నిర్మిచాలన కోరారు. పంచాయతీ కేంద్రం యోగీశ్వరునిపల్లి గ్రామాల మధ్య ప్రజలకు కష్టాలు లేకుండా చూడాలని లేకుంటే దూరం 200 మీటర్ల నుంచి 4 కిలోమీటర్ల దూరం అవుతందని పేర్కొన్నారు. ఉడతావారిపార్లపల్లి 8ం900వద్ద ఎల్‌వియువి (అండర్ బ్రిడ్జి) కొరకు శాసనసభ్యులు డా పాసిం సునీల్ కుమార్ మాజి ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ తానంకి నానాజీ, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి లకు విజప్తి చేయడంతో నేషనల్ హైవే పిడికి గ్రామస్తుల విన్నపాన్ని తెలియ చేశారు. పిడి కలసిన తొణుకుమాల గ్రామ పంచాయతీ తెలుగు దేశం నాయకులు మండల బిసి సెల్ అధ్యక్షులు మేకల కుమార్ యాదవ్, సర్పంచ్ త్రివిక్రమ్ భూపతి, ఉపసర్పంచ్ భాస్కర్ తదితరులు విజ్ఞప్తి చేశారు. నాయకులు విజ్ఞప్తిపై ఎన్‌హెచ్ఎఐ పిడి సానుకూలంగా స్పందించచారని వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణంలోని మినీ గురుకులంలో విద్యార్థినులకు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఎస్వీ రత్నం చారిటబుల్ ట్రస్ట్ అధినేత రొటేరియన్ శ్రీకంటి రామ్మోహన్ రావు, రాజ్యలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రోహిణి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సత్య శ్రీ, దంత వైద్య నిపుణులు డాక్టర్ నారాయణ, గైనకాలజీ డాక్టర్ కీర్తి నారా, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ త్రివిక్రమ్ రావు పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, సెక్రటరీ రాఘవరెడ్డి, సీనియర్ రొటీరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, వాసు గౌడ్, బొమ్మిడి శ్రీనివాసులు, సనత్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, నాసిన నాగులు, రవీంద్రనాథ్ రెడ్డి, ఎం హరినాద్ రెడ్డి, సిద్ధారెడ్డి, లక్ష్మీ నారాయణ, కృష్ణంరాజు, పి హరినాద్ రెడ్డి, నవీన్ జయకుమార్, హెడ్మాస్టర్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** వ్యవసాయ పంటలు సాగు చేసే రైతులు అందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని పుంగనూరు ఏడీఏ శివకుమార్ అన్నారు. ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బండ కింద పల్లె గ్రామపంచాయతీలో వ్యవసాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అలాగే కౌలు భూములు సాగు చేసే రైతులు కౌలు రైతు సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండలంలో 4341 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకంలో రూ. 5 వేలు, పీఎం కిసాన్ పథకంలో మరో రూ.2 వేలు బ్యాంక్ ఖాతాలలో జమ అయ్యాయని తెలిపారు. ఈ నిధులను వ్యవసాయ పంటల సాగు కోసం ఖర్చు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రావణి, ఎంపీఈవోలు హేమలత, ఏఈఓ సుబ్రమణ్యం రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### - ఎమ్మెల్యే కుర గొండ్ల రామకృష్ణ

### -భైరవరం గ్రామంలో దాసరి రాజగోపాల్ నాయుడు. దాసరి ప్రభాకర్ నాయుడు ల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అగుడు కార్యక్రమం

### -ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికినదాసరి రాజగోపాల్ నాయుడు. దాసరి ప్రభాకర్ నాయుడు

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కుర గొండ్ల రామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని భైరవరం గ్రామంలో దాసరి రాజగోపాల్ నాయుడు. దాసరి ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అగుడు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కురుగొండ్లను గజమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మఒడి కుటుంబంలో ఒక్కరికే ఇచ్చేవారని కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అందరికి తల్లికి వందనం ఇస్తారన్నారు. సూపర్ సిక్స్ పథకాల హామీల అమలుతో ప్రతి కుటుంబంలో పంతోషాలు వెల్లివిరుస్తున్నాయన్నారు. పొదుపు సంఘాలలోని మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులింకేజి ద్వారా గ్రావమంలోని సంఘాలకు రూ 75 లక్షలు ఇప్పించడం జరిగిందన్నారు. గ్రామంలో రోడ్లు నిర్మించాలని పలువురు ఎమ్మెల్యే ను కోరారు. దీంతో ఆయన అన్నీ ఏరియాలను కలుపుతూ లింకు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు, రాయి సత్యంనాయుడు. శింగంశెట్టి భాష్కర్ రావు, కూను శ్రీహరి, తాళ్లూరు ప్రసాద్ నాయుడు. నల్లబోతుల మురళి, చిత్తూరు ఈశ్వరయ్య, సీసీ నాయుడు, ఎంపీటీసి వేళ్ల సురేంద్ర రెడ్డి, దాసరి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో పీఎంసూర్యఘర్ పథకాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు సౌర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పీఎం సూర్య ఘర్ పథకం, ప్రణాళిక అమలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా నియోజకవర్గ, జిల్లా విజన్ ప్రణాళికల పటిష్ట రూపకల్పనకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్స్ ఎక్కువ సంఖ్యలో నమోదు అయ్యేలా ఈ పథకంపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి గ్రౌండింగ్, సోలార్ పలకలు అమర్చడం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని పేర్కొన్నారు. వీరితోపాటు బీసీ వర్గాల ప్రజలను కూడా రిజిస్ట్రేషన్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో చేపట్టే సౌర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. కుప్పం డివిజన్ లో ఫీడర్ స్థాయి సోలరైజేషన్ మొత్తం సామర్థ్యం 141 ఎంవీ, 705 ఎకరాలు భూమి అవసరమని,ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్టును మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, హైదరాబాద్‌కి అప్పగించడం జరిగిందని, 400 ఎకరాల భూమిని గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ పిడీసీఎల్ డైరెక్టర్ ప్రొజెక్ట్స్ అయుబ్ ఖాన్, సిజిఎం ప్రాజెక్ట్ రమాదేవి, ఎస్‌ఈ ఇస్మాయిల్ అహ్మద్, ఎండి రెస్కో సోమశేఖర్, డీఓ ఎన్‌ఆర్‌ఇడిసిఎపి అబ్దుల్ గయాల్, మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, అర్జున్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎస్ఎంఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి ఐసర్ పరిశోధనలు కీలకం

### ఘనంగా ఆరవ స్నాతకోత్సవం

### 255 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** దేశాభివృద్ధికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) పరిశోధనలు ఎంతో కీలకంగా నిలువను న్నాయని గోదావరి బయో రిఫైనరీస్ లిమిటెడ్ చైర్మన్ మరియు సోమయ్య విద్యావిహార్ విశ్వవిద్యాలయం క్యాన్సర్ సమీర్ సోమయ్య అన్నారు. మండలంలోని జంగాలపల్లి సమీపంలో ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆరవ స్నాతకోత్సవాన్ని ఐసర్ కొలీజియం హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ జిల్లు సింగ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సమీర్ సోమయ్య మాట్లాడుతూ భారతీయ వారసత్వాన్ని శాస్త్రానికి సంబంధించి ధ్యానం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆయిల్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుండి మట్టి ఆధారిత వ్యవస్థ వైపు మారాలని, యువ శాస్త్రవేత్తలు వ్యవసాయరంగం అభివృద్ధికి కలిసి పని చేయాలన్నారు. జిల్లు సింగ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన మార్పులకు మార్గ నిర్దేశికులుగా మారాలని పిలుపునిచ్చారు వ్యవసాయం సప్లై కెమిస్ట్రీ సెమీ కండక్టర్ ఎంజైమ్స్ తయారీ రంగాల్లో పరిశోధనలు చేయాలని ప్రోత్సహించారు. హాయ్ సర్ డైరెక్టర్ శాంతను భట్టాచార్య మాట్లాడుతూ పరిశోధనలు వైజ్ఞానిక ఆవిష్కరణలకు పునాది వేసేలా ఐసర్ ను తీర్చిదిద్దామని తెలిపారు. ప్రత్యేక శిల్పకలతో తీర్చిదిద్దిన ఐసర్ క్యాంపస్‌కు జిఆర్ఐహెచ్ఎ కౌన్సిల్, టిఇఆర్ఐ 4 స్టార్ ఎల్‌డి రేటింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రూ.29.43 కోట్ల బహిరంగ పరిశోధన నిధులను పొందామన్నారు. నేచర్ ఇండెక్స్ 2025 ప్రకారం ఐసర్ భారత్లో 33వ స్థానంలో నిలిచినట్లు స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ ప్రకటించిన ప్రపంచ ఉత్తమ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో 8 మంది ఫ్యాకల్టీ సభ్యులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న 255 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఇంద్ర ప్రరీత్ సింగ్ కోహ్లీ, ఉప రిజిస్టార్ హిమాంశు శేఖర్, రమేష్ దామర్ల, పలువురు అధ్యాపకులు అధికారులు పాల్గొన్నారు.

# కుప్పంను రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### కొత్తపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు

### ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం కొత్తపేట అభివృద్ధిపై 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, యూనిట్ ఇంచార్జి ముఖేష్‌ల ఆధ్వర్యంలో స్థానిక పెద్దపల్లి గంగమాంబ దేవాలయం నందు చర్చ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టీటీడీ పాలక మండలి సభ్యులు శాంతారామ్‌లు హాజరయ్యారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా కుప్పం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను, సుందరీకరణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కొత్తపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కొత్తపేటలో ప్రధాన రహదారి అయిన నేతాజీ రోడ్డు, పెద్దపల్లి గంగమాంబ దేవాలయ వీధులను విస్తరింప చేయడానికి నిర్ణయించినట్టు తెలిపారు. రోడ్ల విస్తరణకు స్థానిక దుకాణదారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ విషయమై స్పందించిన కొత్తపేట వాసులు ముందుగా కొత్తపేట అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి ఆదేశానుసారం కొత్తపేట అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం కు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రాంత పరిధిలో రోడ్ల విస్తరణకు తమ నివాస గృహాలను, వ్యాపార కేంద్రాలను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ, కొత్తపేట అభివృద్ధికి చేపట్టబోవు ఎలాంటి కార్యక్రమాలకైనా తాము పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు, పట్టణ టిడిపి అధ్యక్షులు రాజకుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప, 11వ క్లస్టర్ కో ఇన్చార్జి తిరుమగళ్, యూనిట్ ఇంచార్జి డికె.పల్లి మణి, కొత్తపేట వాసు, తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పక్కాగా ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ జెసి శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, డిఆర్ఓ నరసింహులు తో కలిసి ఈ నెల ఆగస్ట్ 15న నిర్వహించనున్న 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఈ నెల ఆగస్ట్ 15న పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమ ఏర్పాట్ల పూర్తి పర్యవేక్షణ తిరుపతి ఆర్డీఓ చేయాలని సూచించారు. పెరేడ్ గ్రౌండ్ నందు బందోబస్తు, జెండావందనం, వేదిక అలంకరణను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, తుడా వారు వివిధ అంశాల సమన్వయంతో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమనిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డిఎంఅండ్ హెచ్ఓ, వివిధ గాలరీల ఏర్పాటు, పారిశుధ్యం, తాగునీరు వసతి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, గ్రామీణ నీటి సరఫరా ఎస్‌ఈ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై స్టాల్స్ శకటాలను వివిధశాఖలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని పలు శాఖలు సాధించిన ప్రగతి నివేదిక తయారీ, పబ్లిక్‌అడ్రస్ సిస్టమ్‌ను సమాచార శాఖ పర్యవేక్షించాలని తెలిపారు. ఇండిపెండెన్స్ డే ఏర్పాట్ల కొరకు కేటాయించిన పనులను ఎలాంటి లోపాలు లేకుండా సంబంధిత శాఖలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




### వినాయక చవితి నిమజ్జనంలో

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

### ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన భారీ విగ్రహాలు నిషేధం

### కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్, ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వినాయక చవితి నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన అతి భారీ విగ్రహాలను నిషేదించాలని, వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో జిల్లాలో సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న వరసిద్ధి వినాయక ఉత్సావాల నిర్వహణ, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎస్పి హర్షవర్ధన్, జెసి శుభంబన్సల్, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, డి.ఆర్.ఓ నరసింహులు, వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ నిర్వాహకులు, అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుందామన్నారు. తిరుపతి నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు టీటీడీ సహకార సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ సహకరించాలన్నారు. తిరుపతి నగర వినాయక ఉత్సవ కమిటీ ప్రత్యేక శ్రద్ధతో మహోత్సవాలకు సహకారం అందిస్తున్నందుకు సంతోషమన్నారు. మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉంటుందని, లక్షల విగ్రహాలు పూజింపబడతాయని మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదన్నారు. అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ హైదరాబాదు లాంటి మహానగరంలో నిర్వహించే విధంగా తిరుపతిలో కూడా అధికారులు, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటి సమన్వయంతో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా వినాయక చవితి మహోత్సవం తిరుపతిలో వినాయక మహోత్సవ కమిటీ సహాయ సహకారాలతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా గతం కన్నా మెరుగ్గా వినాయక చవితి ఉత్సవాలు జరిగేల చూడాలని కోరారు. సింగిల్ విండో విధానంలో ఫైర్, విద్యుత్, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు ఒకే వేదికలో కూర్చునేలా ఏర్పాటుతో పర్మిషన్లు త్వరితగతిన ఇచ్చేలా ఇవన్నీ విగ్రహాల ఏర్పాటుకు రెండు మూడు రోజులు ముందే ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, శ్రీకాళహస్తి, సూళ్ళురుపేట, గూడూరు ఆర్‌డిఓలు భానుప్రకాష్, కిరణ్మయి, రాఘవేంద్ర మీనా, అదనపు ఎస్పీ రవి మనోహరా చారీ, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు, టి.టి.డి బోర్డు, మహోత్సవ కమిటీ మెంబర్ భానుప్రకాష్‌లు పాల్గొన్నారు.

# యుక్త వయస్సులో గుండె వేదన



(మొదటి పేజీ తరువాయి)

గుండెజబ్బులతో బాధపడుతున్నట్లు గతంలో నిర్వహించిన ఓ సర్వేలో నిర్ధారణ అయ్యింది. ఆసుపత్రులకు చికిత్స కోసం వస్తున్న వారిలో 5శాతం మంది యువతే ఉంటున్నారని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు వంశపారం పర్యం, జన్యులోపాలు, మేనరికపు వివాహం వంటి కారణాలతో పుట్టుకతోనే గుండెజబ్బులతో జన్మించే పిల్లలూ ఇటీవల అధికమయ్యారు.

**మారిన ఆహారపు అలవాట్లు...** ప్రతి ఒక్కరికీ పోషకాహారం తీసుకుని మరింత ఆరోగ్యంగా ఉండాలన్న ఉత్సుకత అధికమైంది. ఈ క్రమంలో తీసుకోవాల్సిన దానికన్నా అధికంగా ఆహా రాన్ని తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఆహారంలో–మాంసాహార సేవనం అధికమైంది. డ్రైఫ్రూట్స్ వాడకం పెంచేశారు. అందుకుతగ్గ వ్యాయామం చేయడం లేదు. దీంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగి పోతోంది. రక్తనాళాల్లో ఎక్కడికక్కడ బ్లాక్‌లు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఉన్న ఫలంగా గుండె పోటు, పక్షవాతం కేసులు అధికమవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. దీనికి తోడు కార్పొరేట్ సంస్థలు ఇతర దేశాలు, రాష్ట్రాల్లో లభించే ఆహారాన్ని సైతం ఇక్కడి వారు ఎక్కువగా తీసుకుంటున్నారు. సాధారణంగా ఏ ప్రాంతం వాతావరణానికి తగ్గట్లు అక్కడి ప్రజలు ఆహారం తీసుకుంటారు. ఉత్తరాదిలో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి. అక్కడి వారు శరీరంలో ఉష్ణోగ్రతను పెంచే ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటారు. దక్షిణాదిలో వాతావరణం వేడిగా ఉంటుంది పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. అయితే ప్రాంతీయ భేదం లేకుండా అన్ని ఆహార పదార్థాలను ప్రజలు రుచి చూస్తున్నారు. దీనివల్లే జీవన విధానంలో మార్పులు వచ్చి ఆరోగ్యం దెబ్బతింటోందని వైద్యులు చెబుతున్నారు. అలాగే గంటల పాటు ఒకేచోట ఎక్కువ సేపు కూర్చుని పనిచేసే ఉద్యోగులు కావడంతో అధిక బరువున్న వారి సంఖ్య పెరిగిపోతోంది. ఈ కారణంగా శరీరంలో కొవ్వుశాతం పెరిగి అనేక అనారోగ్య సమస్యలు వలకరిస్తున్నాయి. అధిక చక్కెర, మాంసాహారం, వెన్న, నూనెలు వంటివి కొవ్వు పదార్థాలు గుండెజబ్బులు రావడానికి ముఖ్యపాత్ర వహిస్తున్నాయి.

**నిద్రలేమి, మానసిక ఒత్తిడి కారణం...** ఇటీవల కాలంలో చాలా మంది యువకుల్లోనూ గుండెపోటు వస్తోంది. ఆసుపత్రికి వచ్చే వారిలో 30శాతానికి పైగా వీరుంటున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం, మితిమీరిన మానసిక ఒత్తిడి, అనియత జీవనశైలి, నిద్రలేమి, పొగ తాగడం, మద్యంసేవనం అలవాట్లు ఉండడం వల్ల చిన్న వయస్సులో గుండెపోటు రావడానికి కారణం. కొందరు యువత శారీరక దారుఢ్యం కోసం అధిక బరువు ఎత్తడం కూడా గుండెపై ఒత్తిడి పెంచుతోంది.

తేలికపాటి గుండెపోటు (మైల్డ్ హార్ట్ ఎటాక్) లక్షణాలు సాధారణంగా గుర్తించడం కష్టంగా ఉంటాయి, ఎందుకంటే అవి ఇతర వైద్య పరిస్థితుల మాదిరిగానే ఉంటాయి. సాధారణంగా, తేలికపాటి గుండెపోటు లక్షణాలు ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం, తలనొప్పి అలసటగా ఉంటాయి.

**ఛాతీ నొప్పి...** తేలికపాటి గుండెపోటులో, ఛాతీలో అసౌకర్యం, ఒత్తిడి లేదా నొప్పి ఉండవచ్చు. నొప్పి ఒక చేతి, దవడ, మెడ లేదా వీపులోకి వ్యాపించవచ్చు.

**శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది...** ఛాతీ నొప్పి లేకుండా కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చు. ఇది సాధారణంగా తేలికపాటి గుండెపోటు యొక్క ప్రారంభ లక్షణం, ప్రత్యేకించి మహిళలలో.

**వికారం, వాంతులు....** కొందరికి వికారం, వాంతులు లేదా తేలికపాటి తలనొప్పి కూడా ఉండవచ్చు.

**అలసట...** తేలికపాటి గుండెపోటు ఉన్నవారు సాధారణం కంటే ఎక్కువ అలసిపోయినట్లు లేదా బలహీనంగా అనిపించవచ్చు.

**ఇతర లక్షణాలు....** భుజం లేదా ఎగువ వీపు భాగంలో దృఢత్వం, ఆందోళన, లేదా ఆఫ్ అనే భావన కూడా ఉండవచ్చు, వైద్య నిపుణులు చెబుతున్నారు.

**నిశ్శబ్ద గుండెపోటు...** కొన్నిసార్లు, గుండెపోటు ఎటువంటి స్పష్టమైన లక్షణాలు లేకుండా సంభవించవచ్చు, దీనిని నిశ్శబ్ద గుండెపోటు అంటారు, నిపుణులు వివరిస్తున్నారు. ఈ సందర్భాలలో గుండెపోటును గుర్తించడం చాలా కష్టం. గుండెపోటు యొక్క ఏదైనా లక్షణాలను అనుభవిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం, ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి



**బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో అవగాహన చర్యలు చేపట్టాలి**
**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో మిషన్ వాత్సల్యలో భాగంగా 18 సంవత్సరాల లోపు పిల్లల రక్షణ సంక్షేమం ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మిషన్ వాత్సల్య పథకం కింద జిల్లా స్థాయి పిల్లల సంరక్షణ, సంక్షేమ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పి మణికంఠ చందోలు, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిఈఓ బి.వరలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అనాథ పిల్లలు, చైల్డ్ లేబర్, భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలన్నారు. ఆగస్టు నుండి ప్రతి నెల పిల్లల అపహరణ, అత్యాచారాలు, వేధింపులకు సంబంధించి వివరాలను అందించాలన్నారు. జిల్లాలో 8 నుండి 10 శాతం చైల్డ్ ప్రెగ్నెన్సీ కేసులు నమోదవుతున్నాయని, అబార్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో ఎంఎస్‌కేల ద్వారా అవగాహన చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్‌హాస్టళ్లను అధికారులు స్వయంగా తనిఖీ చేసి పిల్లల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులు వారి ఇంటి వద్ద, పాఠశాలలో, హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను చాకచక్యంగా అడిగి తెలుసుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ప్రైవేట్ సంక్షేమ సంస్థల ద్వారా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర వైద్యం, ఆవాసం వంటి ఖర్చులను ప్రభుత్వం నుండి భరించడం జరుగుతుందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోక్సో, అత్యాచార బాధిత కుటుంబాలలో ధైర్యం నింపడం నైతిక బాధ్యత తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కొంత మంది చదువులేదని, మానసిక సమస్యలు ఉన్నాయని, బంధుత్వం అని ఇతర కారణాల కారణంగా మైనర్లకు వివాహం చేస్తున్నారన్నారు. జిల్లాలో సమస్యాత్మక 180 ప్రాంతాలను గుర్తించామని, కమిటీ సభ్యుల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. 80కి పైగా ప్రభుత్వ బాలికల, మహిళల సంక్షేమ హాస్టల్లు ఉన్నాయని, వీటిని బయట వైపు నుండి సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. మిషన్ ట్రేస్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 18 సం.ల లోపు పిల్లలను గుర్తించి వారిని పరీక్షించి, స్టేట్మెంట్ రికార్డు చేసి చట్టం ప్రకారం న్యాయం చేయడం జరుగుతుందన్నారు.

# డ్వాక్రా మహిళలకు రూ.2.93కోట్లు స్త్రీనిధి చెక్కులు పంపిణీ

**రైతులకు అన్నదాత సుఖీభవ రూ.3.25 కోట్లు పంపిణీ**
**సీఎం చంద్రన్న చిత్రపటానికి రైతులు, మహిళలు పాలాభిషేకం**




**సత్యవేడు మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుచ్చి నాయుడు కండ్రిగ మండల సాధారణ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వెలుగుకార్యాలయంలో అక్క చెల్లెమ్మలకు రూ.2.93 కోట్లు శ్రీనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు.తదుపరి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాత సుఖీభవ మండల మెగా చెక్కు రూ.3.25 కోట్లు పంపిణీ చేశారు. అన్నదాతల తో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భారతీయ జ్ఞానానికి మూలం సంస్కృతం: ఒడిషా గవర్నర్

**అక్షరపురుషోత్తమ మందిరం ప్రారంభించిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి**
**జాతీయ సంస్కృతి వర్సిటీలో ముగిసిన భాష్యోత్సవ జాతీయ సదస్సు**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానానికి సంస్కృతమే మూలమని, ఆ దిశగా దేశాన్ని విశ్వ గురువుగా మార్చేందుకు కేంద్రం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని ఒడిషా గవర్నర్ కె.హరిబాబు తెలిపారు. జాతీయసంస్కృతి విశ్వవిద్యాలయంలో మూడు రోజులు పాటు జరిగిన భాష్యోత్సవ మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒడిషా గవర్నర్ కంభంపాటి హరిబాబు మరియు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి హాజరయ్యారు. వర్సిటీలోకి విచ్చేసిన వీరికి బీసీ జీవిఆర్ కృష్ణమూర్తి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామినారాయణ సంప్రదాయంలో నిర్మితమైన నూతన అక్షర పురుషోత్తమ మందిరాన్ని అతిథులు, సాధు భద్రేశదాస్ స్వామి, విసి జీఎస్ఆర్ కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి భారతీయ సనాతన ధర్మ ప్రాముఖ్యతను వివరించారు. సంస్కృతమే భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానానికి మూలమన్నారు. హిందూ స్టడీస్ కేంద్రం, సంఘటిత ఆధ్యాత్మిక కారిడార్లు, సంస్కృత విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్స్ వివరించారు. అనంతరం ఒడిషా గవర్నర్ కంభంపాటి హరిబాబు సంస్కృతం భాషకాక, మానవ జీవితానికి మార్గదర్శకమైన లివింగ్ లెగసీ అని అన్నారు. అలాగే విశ్వవిద్యాలయ అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్–చాన్సలర్ ప్రొ. జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి, ఎస్వీవేదిక్‌వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ కె.వెంకటనారాయణరావు, అతిథులు విశ్వవిద్యాలయ విభాగ్యపతులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## శ్రీవారి సేవలో ప్రముఖ సినీ నటుడు జయరాం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడు జయరాం దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ప్రముఖ నటుడు జయరాం చూసేందుకు... సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగిస్తే శ్రేష్టం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగిస్తే శ్రేష్టంగా ఆరోగ్య కరంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రమణి తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో ఆనవాయితీగా యుద్ధ ప్రాతిపదికన ప్రజల అవగాహన కోసం నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్స



వాల్లో భాగంగా మంగళవారం ఆర్కే వీ బిపేట పంచాయితీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో అంగరంగ వైభవంగా ప్రజలు ఆశ్చర్యపోయే తరహాలో తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ హాజరైన గర్భవతులు బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ఐసిడియస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఈ వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే పాలు తాగించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంతరం హాజరైన వివిధ శాఖల సిబ్బంది, గర్భవతులు బాలింతలు, స్థానికులు కలిసి బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేస్తూ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుబ్బలక్ష్మి, మమత, తేజ, కుమారి, నిర్మల, రాణమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాక్టర్లు సీజ్ చేసిన తహశీల్దార్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలో అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్ చేసిన తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మంగళవారం రేణిగుంట మండల ఎస్ఆర్ పట్టెడలో నాలుగు ట్రాక్టర్లు సీజ్ చేశామని తెలిపారు. మండలంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా చేపడితే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జై కృష్ణ పలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ

**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళా



శాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. బి.కం నందు ఎస్.హరీష్ 10 పాయింట్లకు గాను 9.35 పాయింట్స్, బిసిఎ నందు ఎస్. ప్రియాంక 9.05 పాయింట్స్, ఎస్.భావన 9.05 పాయింట్స్, బిఎస్సీ గ్రూప్ నందు జి.పూర్ణిమ 8.45 పాయింట్స్, బిబిఎ నందు ఎం.సింధూ 8.40 పాయింట్స్, బిఎస్సీ నందు ఎం. పళని 6.80 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డి.సుధారాణి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్యకు కారణమైన నిందితుల అరెస్టు

**- రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని పునబాక తూర్పు కండ్రిగ గిరిజన కాలనీకి చెందిన అమాస దుర్గ (27) ఆత్మహత్యకు కారణమైన నిందితులు నీలం వెంకటసుబ్బయ్య, నీలం మస్తానమ్మ, షేక్ అబ్దుల్ బాషాలను మంగళవారం స్థానిక పోలీసులు అరెస్టు చేసి నాయుడుపేట సివిల్ కోర్టుకు హాజరపరిచినారు. మృతురాలు తల్లి అమాస వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరపరచడంతో 15 రోజులు రిమాండ్ విధించడం జరిగింది. అమాస దుర్గ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన మస్తానమ్మ, అబ్దుల్ భాష, వెంకటసుబ్బయ్యలు కలిసి దాడికి పాల్పడడమే కాకుండా పరుష పదజాలంతో అవమానకరంగా దుర్భాషలాడారు. దాంతో తీవ్ర మనస్థాపానికి గురైన దుర్గా పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. దుర్గ ఆత్మహత్యకు కారకులైన వారిపై బాధితురాలు తల్లి వరలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీని కలిసి జరిగిన ఘటనపై ఫిర్యాదు చేసింది. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి నాయుడుపేట సివిల్ కోర్టులో హాజరు పరిచారు. నిందితులకు 15 రోజులు రిమాండ్ విధించారు. నిందితుల అరెస్టుతో బాధితురాలి కుటుంబ సభ్యులు న్యాయం గెలిచిందని, నిందితులకు కఠిన శిక్ష పడాలని కోరారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం

**కోట,మేజర్ న్యూస్:** మండలంలోని రుద్రవరం, వూనుగుంటపాలెం గ్రామాల్లో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. రుద్రవరం పంచాయతీ నందు 5 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏడాది పాలనలో ఏం చేశారో, ముందు ఏం చేయబోతున్నారో పలు అంశాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, జిల్లా రైతు విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, కోకర్ల



మధు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్, శంషుద్దీన్, నౌషద్, శ్రీధర్ రెడ్డి,పాదర్తి కోటేశ్వర్ రెడ్డి, మర్రి పోలయ్య , నాయబ్ రసూల్,కోట మండలం తెలుగు యువత అధ్యక్షులు చల్లా సురేష్ , మహిళ సిద్ధపరెడ్డి పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మహిళా విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ చందు రాణి తెలిపారు. మంగళవారం పలమనేరు



లోని స్థానిక వర్ర చెన్నారెడ్డి డిగ్రీ కాలేజీ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ వెంకటేశ్వరి ఆదేశాల మేరకు ప్రీ మ్యారీటల్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చందు రాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత సమాజంలో వివాహ వ్యవస్థ, చట్టాలపై అవగాహన లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రీ మ్యారీటల్ కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సబ్ ఇన్స్పెక్టర్ స్వర్ణ తేజ, కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గ, కోఆర్డినేటర్ అఫ్ విమెన్ సెల్ శశి కళా జి ఎం ఎస్ కె లు, విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ

**- డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పనుల్లో మీరు చేసిన పాపాలను కడగలేక చస్తున్నానని డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సక్రమంగా పనిచేయని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని చేయలేకపోతే స్వచ్ఛందంగా తప్పుకోవాలని సూచించారు. ఎస్టిమేషన్ ఒకరికి పేమెంట్ మరొకరికి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎస్టిమేషన్ ఒకచోట పని మరొకచోట చేయడంతో తప్పులు మరొకసారి పునరావతం కాకూడదని హెచ్చరించారు. పాత పనులకు బిల్లులు చేసినట్లు సామాజి తనిఖీ బృందం గుర్తించి సభ ముందు తెలియజేశారు. గ్రామ సభల్లో భారీ స్థాయిలో అవినీతి వెలుగు చూసిన మండల స్థాయి బహిరంగ సభలో తక్కువ స్థాయిలో రికవరీలు తేల్చడంతో అనుమానాలకు తవిస్తున్నదని పలువురు వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి రెడ్డప్ప, ఎస్టియం కూనయ్య, డిడిఓ ఇందిరా, ఎస్ఆర్పి రవి ఏపీవోలు హంసవేణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో అవినీతి రూ 2,29120

**- ముగ్గురు సిబ్బంది సస్పెన్షన్**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ రూ 229120 అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బహిరంగ సభలో వెల్లడయ్యింది. విధులు సక్రమంగా నిర్వర్తించని ముగ్గురు



సిబ్బందిపై పీడీ శ్రీనివాస్ ప్రసాద్ వేటు వేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో పంచాయతీల వారీగా సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీ వివరాలను తెలియజేశారు. అత్యధికంగా సి కాలేపల్లి, గంగిరెడ్డిపల్లి పంచాయతీలలో రూపాయలు 31000 అవినీతి చోటు చేసుకోగా అత్యల్పంగా సి రామాపురంలో రూ 946 అవినీతి జరిగినట్లు నిర్ధారించారు.

## వాట్సప్ గవర్నర్స్ పై ప్రజలకి అవగాహన

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ సచివాలయం - 3 ,4 పరిధిలో మంగళవారం వాట్సప్ గవర్నర్స్‌పై ప్రజలకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య



మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా ఏ ప్రభుత్వ సేవలు అయినా వాట్సప్ ద్వారానే పొందే అవకాశం కల్పించారాని కౌన్సిలర్లు తెలిపారు.వాట్సాప్ నంబర్ 95523 00009 ద్వార ప్రజలు ఉపయోగించుకోవాల్సిందిగా వారికి అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, కౌన్సిలర్ సోమశేఖర్, 18 వ కౌన్సిలర్ జాకీర్ , 21 వ కౌన్సిలర్ ఎంఆర్ సురేష్, 13 వ కౌన్సిలర్ హంస సోమశేఖర్, యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఆర్ రవి, 20 వార్డ్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్, గిరి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు అత్యంత శ్రేష్టమైనవి



**కుప్పం,మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారిచే పిఇఎస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కుప్పం నాటారువీదిలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన గంటలోపే శిశు వుకు తల్లి(ముర్రి)పాలు పట్టించాలని తల్లిపాలు అమృతంతో సమానమని పిఇఎస్ ఆసుపత్రిలోని ప్రముఖ పీడియాట్రిషన్ డా. రూపకుమార్ వెల్లడించారు. మంగళవారం కుప్పం పట్టణంలోని నాటారు వీదిలో అంగాల పరమేశ్వరి దేవాలయం నందు సభను ఉద్దేశించి తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ తల్లి పాలు అత్యంత శ్రేష్టమైనవి, తల్లిపాలని శిశువులకు అమృతతుల్యమైనవన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ మహేష్ అంబ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయన్నారు. స్థానిక నాయకురాలు తిరుమగల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారికి మరియు పిఇఎస్ హాస్పిటల్ బృందానికి సభకు హాజరు అయిన తల్లులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సెల్వం , కోశాధికారి లెనిన్ బాబు, డైరెక్టర్స్ సెంథిల్ కుమార్ , శివ , జయరాం నాయుడు, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ లియో క్లబ్ కోఆర్డినేటర్స్ మాధవన్ , గంగాధర్ , స్థానిక నాయకులు మునెప్ప , ప్రకాష్ , సురేష్ , కుమార్ మరియు పి ఈ ఎస్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు.

## నేటి నుంచి స్కంద పుష్కరిలో తెప్పోత్సవాలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయం స్కంద పుష్కరిలో నేటి నుంచి మూడు రోజులపాటు తెప్పోత్సవాలు టీటీడీ అధికారులు ఏర్పాటు చేశారు. కార్వేటినగరం



సంస్థానాదిసుల కాలంలో నిర్మించిన స్కంద పుష్కరణలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తెప్పోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటును సిద్ధం చేశారు. బుధవారం కోదండరాం స్వామి వారు తెప్పలపై ఐదు చుట్లు, గురువారం రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులను ఏడు చుట్లు, శుక్రవారం రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులను 9 చుట్లు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సత్వరం పరిష్కరించండి

**- టీ తాగుతూ చర్చిద్దాం కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివయ్య..**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సత్వరం పరిష్కరించాలని అదేవిధంగా వారికి ప్రభుత్వ పరంగా ఉన్న హక్కులను కల్పించాలని కోరుతూ మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శివయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ తెలుగు మేరకు టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆగస్టు 5వ తేదీ నుండి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులతో టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా సచివాలయ ఆవరణములో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 12 రకాల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు బకాయి ఉందని ఆ బకాయిలను చెల్లించాలని కూడా కోరారు. జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఎదురైనా ఆ సమస్యను మనం నిర్వహిస్తున్న టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమంలో చర్చించుకుని ఆ సమస్య పరిష్కారానికి ఏమి చేయాలో ప్రణాళికలు వేసుకొని సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షు లు సురేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బాలాజీ రెడ్డి, ట్రెజరర్ దేవకుమార్, సహాయ కార్యదర్శి హరి ప్రసాద్ మనోజ్ కుమార్ గౌరీ శంకర్ చిత్తూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మోహన్ పయని తదితరులు పాల్గొన్నారు.

## పేటలో వాట్సాప్ గవర్నెన్స్‌పై ర్యాలీ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వాట్సాఫ్ గవర్నెన్స్ ప్రతి ఆగస్టు 5వ తేదీ నిర్వహించాలన్నా ఆదేశాల మేరకు సూళ్ళూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె. చిన్నయ్య పర్వేక్షణలో మంగళవారం వాట్సాఫ్ గరర్నెన్స్ ద్వార ప్రజలను చైతన్య పరిచేందుకు సూళ్లూరుపేట పురపాలక సంఘం నుండి ఆర్.టి.సి. బస్టాండ్ వరకు తమ సిబ్బంది ర్యాలీ. మానవ హారం.నిర్వహించారు. అనంత రం వాట్సాఫ్ యొక్క సేవలు మరియు ప్ర యోజనాలు ప్రజల చేతిలో దాదాపు 530 సేవలు వా ట్సాఫ్ గవర్నెన్స్ తో ప్రయోజనాలు ఉన్నట్లు తెలియ పరుస్తూ ప్రజలను చైతన్య పరిచెందుకు కర పత్రాలను కూడ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సూళ్లూరుపేట మండల తహసిల్దార్ పెల్లూరు గోఫినాథ్ రెడ్డి, ఆర్.ఐ. రాజగోపాల్, సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మ నాయుడు, సూళ్లూరుపేట మండల యం.పి.డి. ఓ, సచివాలయ కార్యదర్శులు, మెప్మ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుండి 7 వరకు నిర్వహించే తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలో ని మన్నె ముత్తే రి పంచాయితీలో ఉన్న అంగన్ వాడి కేంద్రంలో పంచాయితీ పరిధి లోని ఉల సా పడవ, చిన్న ఉలసా పడవ, జంగాళ గుంట, గంపల కండ్రిగ, బోడి వానిదిబ్బ, యడ బాలిం గ్రామాల్లో ఉన్న అంగన్ వాడి కేంద్రాలకు సంబంధించిన వర్కర్లు, ఆశాలు, మంగళ వారం తల్లి పాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ లక్ష్మీ నారాయణమ్మ హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపు బిడ్డకు ముర్రు పాలు తాగించా లని అన్నారు. తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యం తో పాటు వ్యాధి నిరాధిక శక్తిని కూడ పెంచుతూ బిడ్డ ఎదుగుదల కూడ బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి వర్కర్లు, బాలింతలు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

**- కమిషనర్ షేక్.ఫజులుల్లా**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్‌ఎస్)ను మున్సిపాలిటీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలియజేశారు. మంగళవారం ఆయన స్వర్ణకెరటాలు ప్రతినిధితో మాట్లాడారు.మున్సిపాలిటీలోని ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని వినతి పత్రాలు ఇవ్వాలని సూచించారు.ఆన్లైన్ ద్వారా ప్రజలు సమస్యలను తెలియజేయవచ్చని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## వినాయక గుడి నిర్మాణం పనులు పరిశీలన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం లో రాబో యే వినాయక చవితి ఉత్సవాలల్లో భాగంగా శ్రీకాళ హస్తి పట్టణంలో నవ గణపతులల్లో ఒక్కటి అయిన బేరివారి మండపం వద్దా అగన్య గణపతి గుడి పున ప్రారంభం పనులును పరిశిలించి పనులు త్వరగా చెయ్యాలని దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు మున్సిపాలిటీ అధికారులకు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సెలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్, నాయకులు వినయ్ కుమార్ , వజ్రం కిషోర్ , మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నంది మాల గ్రామానికి చెందిన రైతు మునయ్య(55) మంగళవారం వ్యవసాయ పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వివరాలు. గ్రామానికి చెందిన మునెయ్య అనే రైతు వ్యవసాయ పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లో ఫీజు పోవడంతో తిరిగి ఫీజు వేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

## 40 మద్యం బాటిళ్లు స్వాధీనం-వ్యక్తి అరెస్ట్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి 40 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య మంగళవారం తెలిపారు. వెదురుకుప్పం మండలం దేవళంపేటలో అక్రమంగా బెల్ట్ షాపును కిరణ్ బాబు (48) నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు మంగళవారం తన సిబ్బందితో దాడులు జరపగా కిరణ్ బాబు నుండి 40 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు



## నగరి దేశమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్ న్యూస్:** మండలంలోని టి ఆర్ కండ్రిగ లో వెలసి వున్న నేత్ర ప్రధాయని దేశమ్మ దేవాలయంలో ఆడి ఉత్సవాలు సంద ర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్న నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్. అనంతరం ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలు చేశారు.

## బలిజల అభివృద్ధికి కృషి చేస్తా : నాగరాజు రాయల్

**- ఆర్పీఎఫ్ జిల్లా అధ్యక్షుడుగా నాగరాజు నియామకం**

**- జిల్లా అధ్యక్షుడికి పలువురు సన్మానం**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లాలో బలిజల అభివృద్ధికి కృషి చేయ నున్నట్లు ఆర్పీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు రాయల్ అన్నారు. రాయల్ పీపుల్ ఫ్రంట్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా వెదురుకుప్పం మం డలం బ్రాహ్మణపల్లి పంచాయతీ, కమ్మ కండ్రిగ కు చెందిన జీకే నాగ రాజు రాయల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆర్పీఎఫ్ వ్యవస్థాప కులు రాష్ట్ర అధ్యక్షుడు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు రాయల్ మాట్లాడుతూ బలిజల అభివృద్ధికి, బలిజ సంఘాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. బలిజలకు ఎక్కడైనా సమస్యలు ఎదు రైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని తెలిపారు. తనకు పదవి ఇచ్చినరాష్ట్ర అధ్యక్షుడు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్, బలిజ సంఘ సీనియర్ నాయకులు గోపి రాయల్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగరాజు రాయల్ ను పలువురు సన్మానించి సత్కరించారు.

## హాస్టళ్లను తనిఖీ చేసిన ఏపీ ఆహార కమిటీ కమిషనర్ సభ్యురాలు

పుంగనూరు మేజర్ న్యూస్: పట్టణంలోని బిసి ఎస్సీ ఎస్ టి నక్క బండ కస్తూరిబా హాస్టలను మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిటీ కమిషనర్ సభ్యురాలు దేవి ఆకస్మిక తనిఖీలు చేశారు అన్ని హాస్టల్లోనూ పిల్లలతో మాట్లాడుతూ మీ హాస్టల్ లో భోజనం ఎలా ఉంది వసతులు ఏ విధంగా ఉన్నాయి వేలకు భోజనం పెడుతున్నారా గుడ్డు పాలు చికెన్ పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు అలాగే హాస్టల్లోని స్టోర్లను తనిఖీ చేశారు స్టోర్లలో పప్పులు నాణ్యంగా లేకపోతే రిటన్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ రాము ఆర్ ఐ పనింద్ర మండల సర్వేయర్ శ్రీనివాసులు ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు .



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రవచనాలకు అనుమతి ఇవ్వండి

**- దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పుణ్యక్షేత్రమైన దక్షిణ కైలాసం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం క్షేత్రం లో నిత్యం ఆధ్యాత్మిక ప్రవచనాలతో ధార్మిక ప్రసం గాలతో ముక్తి మార్గాన్ని సూచించాల్సిన చోట ఆధ్యా త్మిక ప్రవచనాలకు శ్రీకాళహస్తి దేవస్థానం అనుమతులు ఇవ్వక పోవడం అత్యంత శోచనీయమని, వెంటనే ప్రవచనాలుకు అనుమతి ఇవ్వాలని దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అన్నారు. నిత్యం భక్త జనాన్ని ఆధ్యాత్మిక చింతనలో మోక్ష మార్గం పొందే విధంగా భగవద్గీత, రామాయణం, భాగవతం, శివపురాణం వంటి ఇతిహాసాలు శ్రావణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకొచ్చేం దుకు శుక బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి ఆధ్యాత్మిక ప్రవచనాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం సుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో చాతుర్మాస వ్రత ప్రవచనాలకు స్థానిక ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో అనుమతులు ఇవ్వకపోవడం సరికాదన్నారు. శ్రీ కాళహస్తి ఆలయ ఈఓ బాపిరెడ్డి కి కింద స్థాయి అధికారులు ఎలాంటి సమాచారమిచ్చారో సరిచూసుకొని గతంలో తమ ట్రస్ట్ బోర్డు దేవస్థానం ఆధ్వర్యంలోనే ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగేలా సహకారం అందించాలన్న చేసిన తీర్మానాన్ని గుర్తించి, ప్రవచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

## డిగ్రీ ఫలితాల్లో విద్యానికేతన్ హవా..

**- మండల స్థాయి ర్యాంకులతో విజయదుందుభి..**



**వి.కోట, మేజర్‌న్యూస్:** స్థానిక మిట్టూరు రోడ్డులోని విద్యాని కేతన్ జూనియర్,డిగ్రీ కలశాల ఇటీవల విడుదలైన ఎస్వీ యూ నివర్సిటీ డిగ్రీ మొదటి సెమి స్టర్ ఫలితాల్లో సంచలనాలు సాధించింది. బి.కామ్ విభా గంలో 9.4పాయింట్లతో జ్యోతి మండల స్థాయి రెండవ స్థానాన్ని సాధించింది.అదేవిధంగా 9.35 పాయింట్లతో రిఫా అంజుమ్ మూడు,ఉమే కుల్సుమ్ 9.30 పాయింట్లతో నాల్గవ స్థానాన్ని పొందిందని,బీకాం కోర్సులో 90%, బీఎస్సీ కోర్సులో 86%,ఉత్తీర్ణతా శాతాన్ని సాధించిందని ప్రిన్సిపల్ మరియు యాజమాన్యం ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీను ప్రారంభించిన రెండవ సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిందని,ఇంతటి గొప్ప విజయాలను నమోదు చేయటానికి కారకులైన విద్యానికేతన్ కళాశాల అధ్యాపక బృందానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.తమపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విజేతలైన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో యాజ మాన్యం శుభాకాంక్షలు తెలియజేశారు.బీఎస్సీ విభాగంలో 75% ఉత్తీర్ణత శాతంతో మండలంలోనే మొదటిస్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. నాణ్యమైన కార్పోరేట్ విద్యను గ్రామీణ ప్రాంతమైన వికోటలో విద్యార్థులకు అందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలువేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పల్, యాజమాన్యం,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ హెూమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ట జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ,ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కర్ రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.



# మత్స్య సహకార సంఘాల జీవనోపాధి సవాళ్లపై ఎంపీ ప్రశ్నకు కేంద్రం వివరణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాలు ఎదుర్కొంటున్న జీవనోపాధి సవాళ్లపై తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. తీర ప్రాంతంతో సంబంధంలేని ప్రాథమిక మత్స్యకార సహకార సంఘాలు ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకుంటుంది, సహకార సంఘాల నిర్వహణలో అవకతవకలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏంటి అని వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య శాఖా సహాయ మంత్రి జార్జ్ కురియన్ సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం కింద దేశవ్యాప్తంగా సహకార సంఘాల ఏర్పాటుకు కేంద్రం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటికే 2వేల సహకార సంఘాలను ఫిష్‌ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌గా అభివృద్ధి చేయడానికి, కొత్తగా 195 ఎఫ్‌ఎఫ్‌పిఓలు ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అలాగే, 2024-25 నుండి 2033-34 మధ్య రెండు దశల్లో 12వేల కొత్త మత్స్యకారుల సహకార సంఘాలు ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన కింద 5500 ప్రాథమిక సహకార సంఘాలకు శిక్షణ, మెంటరింగ్, ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. అయితే, సహకార సంఘాల నిర్వహణలో అవకతవకలు, జోక్యాలు, మార్గదర్శకాల ఉల్లంఘన జరిగినట్లు కేంద్రానికి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని మంత్రి స్పష్టం చేశారు. ఎంపి గురుమూర్తి మాట్లాడుతూ తీర ప్రాంతేతర మత్స్యకారుల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. ప్రాథమిక మత్స్యకారుల సహకార సంఘాలపై పాలకుల జోక్యాలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పథకాల అమలు పర్యవేక్షణ కోసం కేంద్ర స్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ కమిటీ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్రాలు నివేదించిన ఫిర్యాదులపై కేంద్రం నేరుగా సమీక్షించగల సామర్థ్యం కలిగిన పరిష్కార వ్యవస్థ ఏర్పాటు చేయాలనీ కోరారు.



# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఐసిడిఎస్ పిడి వసంతబాయి సంబంధిత అధికారులతో కలిసి తల్లిపాల ప్రాముఖ్యతను గూర్చి తెలుపుతూ ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు 2025 పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి పాల అవశ్యకతను గూర్చి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్ట్ 1వ తేదీ నుండి 7 వరకు తల్లి పాలవారోత్సవాలు జరుపుకుంటారని అందులో భాగంగా తిరుపతి జిల్లాలో ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ లకు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను గూర్చి అవగాహన పెంపొందించేందుకు ఈ నెల ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. జన్మించిన మొదటి గంటలోనే కేవలం తల్లిపాలు, బిడ్డకు జీవ రక్షక బిందువులు అని బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివి అని వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయనీ బిడ్డను అనేక రోగాల నుండి సురక్షితంగా ఉంచుతుందన్నారు. తల్లిపాల వారోత్సవాలపై గర్భిణిలు, బాలింతలకు అవగాహన కల్పించాలని తెలిపారు తల్లిపాలు అమృతం బిడ్డలకు మొదటి టీకా అని తెంపారు. తల్లికి మొట్ట మొదట గా వచ్చే ముర్రుపాల లో అనేక పోషక పదార్థాలు వ్యాధి నిరోధక శక్తిని కల్గించే అంటి బాడీస్ విటమిన్లు ఇతర అంశాలు ఉంటాయని కనుక ముర్రుపాలు మరిచి పోకుండా తాగించాలని తెలిపారు. బిడ్డకు 6 మాసాల వరకు కేవలం తల్లి పాలే తాగించాలని ఆ తరువాతనే అనుబంధ ఆహారం ఇవ్వాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము కాన్సర్ వచ్చే అవకాశం లేదని అన్నారు. తల్లి పాలు బిడ్డకు 2 సంల వరకు కొనసాగించవచ్చున్నారు. తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డకు తల్లికి అనుబంధం పెరుగుతుందన్నారు. తల్లి పాలు ఇవ్వడంపై ఎటువంటి అపోహలు వలదన్నారు. బాలింత కాలంలో తల్లి ఆకు కూరలు, పాలు, గుడ్లు వంటి మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బేబీ లోవాన్ష్, విజయలక్ష్మి మోహన్ కృష్ణ, పట్టేడ, రేణిగుంట మండలం, బేబీ యజ్ఞ ప్రైయూ, నాగలక్ష్మి, అరవింద కుమార్, తిరుచనూర్‌లకు బెస్ట్ బేబీస్‌గా జిల్లా కలెక్టర్ బహుమానం ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్, డిఐఓ శాంతకుమారి, టాటా ట్రస్ట్ సీనియర్ మేనేజర్ కెవి సుబ్రహ్మణ్యం, మహిళా విశ్వవిద్యా లయం హెూం సైన్స్ ప్రొఫెసర్ ఎన్.అరుణ, జిల్లాలోని సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగనవాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్‌కి విచ్చేసిన ఒడిశా గవర్నర్ డా.హరిబాబు కంభంపాటికి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి చంద్రారెడ్డి గుండాల గోపీనాథ్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి టీటీడీ పిఆర్ఓ రవి

# వెటర్నరీ రిజిస్ట్రార్‌గా డా.విను



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర పశువైద్య వర్సిటీ రిజిస్ట్రార్ గా గన్నవరం పశువైద్య కళాశాల అధ్యాపకుడు డా.రేగుల విను నియమితులయ్యారు. ప్రస్తుతం రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న డా.రవికుమార్ ఉద్యోగ విరమణ చేశారు. దీంతో డా.రేగుల వినును రిజిస్టర్‌గా నియమిస్తూ వీసీ డా.జె.వి.రమణ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్న డా.శ్రీలత నుంచి ఆయన త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.



## కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని మెడిగో హాస్పిటల్ వీధిలో లిఫ్ట్ పని చేస్తూ గొలుసు తెగి దారం మెడకు చుట్టుకొని ఐదు అంతస్తుల నుండి బయటకు జారిపడి అనంతపురం జిల్లాకు చెందిన ఎస్. జాఫర్ (35) చనిపోయారు. విషయం తెలుసుకున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.డి.శ్రీనివాసులు మృతుదేహాన్ని పరిశీలించి కార్మికుడు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తగిన జాగ్రత్త లు తీసుకోకపోవడం వలనే కార్మికుడు మృతి చెందారని తెలిపారు. తక్షణమే మృతి చెందిన కార్మికుడి కుటుంబాన్ని బిల్డింగ్ యజమాని ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని, మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిన్న,నగర అధ్యక్ష, కార్యదర్శులు దాసు, శ్రీరాములు, నాయకులు నారాయణస్వామి పాల్గొన్నారు.

## సిపిఐ కార్యవర్గం సభ్యులుగా జె గురవయ్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలు రెండు రోజుల పాటు సూళ్లూరుపేటలో జరుగుతున్నాయి. ఈ మహాసభలలో జిల్లా నూతన కమిటీనీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, తిరుపతి పార్టీ జిల్లా ఇంచార్జ్ కామ్రేడ్ హరినాధ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజక వర్గం నుండి రెండోసారి జిల్లా కార్యవర్గ సభ్యుడుగా జనమాల గురవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనమాల గురవయ్య మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు హరినాధ రెడ్డికి జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ మురళికి ధన్యవాదాలు తెలియజేశారు.



## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అది సంఖ్యలో దర్శించుకున్నారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## ప్రజలకు అబద్ధాలు, మోసాలు చేయడంలో చంద్రబాబు నెంబర్ వన్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలం లోనిరాయల చెరువు కట్ట దిగువన ఉన్న ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో చంద్రగిరి నియోజకవర్గ వైసిపి సమన్వైన కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మండల వైసిపి నాయకులు కార్యకర్తలకు బాబు షూటి మోసం గ్యారంటీపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలకు అరచేతులో స్వర్గం చూపించారని మండిపడ్డారు. చంద్రబాబు జీవితకాలంలో పొత్తులు లేనిదే ఎప్పుడైనా ఎన్నికల్లో నిలబడ్డారా అని ప్రశ్నించారు. నిజాయితీకి మారుపేరైన జగన్మోహన్ రెడ్డి సాధ్యమైన పథకాలందించి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. చంద్రబాబు అపద్ధపు మోసాల హామీలతోనే అధికారంలోకి వచ్చారన్నారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కూడా అక్రమంగా లిక్కర్ కేసులో ఇరికించారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాని, తిరుపతి రూరల్ ఎంపీపీ బాబు రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టంపై 2005 ఎంపీడీవో లీలా మాధవి అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం స్థానిక మండల పరిపాలన భవనంలోని ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాలు నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాన్య ప్రజలకు కావలసిన ప్రభుత్వ పథకములు వివరములు సమాచార హక్కు చట్ట ప్రకారం అడిగితే 30 రోజులు లోపల సంబంధిత అధికారులు ఇవ్వాలన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం 2005 గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ షబ్బీర్ ,అహ్మద్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.



## వృధాగా పోయే గోదావరి జలాలను వినియోగించు కుంటే ఇందులో కుట్రేముంది

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాస్**



**శాంతిపురం మేజర్‌న్యూస్:** సముద్రంలోకి వృధాగా పోయే గోదావరి జలాలను... వినియోగించుకుంటామని మేం చెబుతుంటే ఇందులో కుట్ర ఏముందో అర్థం కావడం లేదు అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.తెలుగు ప్రజలు ఎక్కడున్నా.. ఏ రాష్ట్రంలో ఉన్నా.. వారి సంక్షేమాన్నే మేం కోరుకుంటాం. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతంలో ఉన్న అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి.. ప్రారంభోత్సవాలు పూర్తి చేసి.. నీళ్లందించని తెలుగుదేశం పార్టీ తెలంగాణకు ఎందుకు అన్యాయం చేస్తుందని ప్రశ్నించారు.ఎందుకు కుట్రలు పన్నుతుంది.వృధాగా పోయే జలాలను వినియోగించుకుంటామని మా మంత్రి లోకేష్ చెబితే... ఇందులో కుట్ర కోణం ఏముందో హరీష్ రావు చెప్పాలి.ఏపీ కుట్ర పన్నుతోందంటూ హరీష్ రావు చేసిన కామెంట్ల వెనుక తాము అనుకున్న విధంగా కుట్రలు చేయలేకపోతున్నామనే ఆందోళనే ఎక్కువగా కన్పిస్తోంది.మీరు రాజకీయంగా లబ్ది పొందాలనుకుంటే.. మీ రాష్ట్రంలో ఉన్న ఇతరాత్ర అంశాలను ప్రస్తావించుకోండి.మీ రాజకీయం మీరు చేసుకోండి.అంతే కానీ సెంటిమెంటును రెచ్చగొట్టి లబ్ది పొందేలా వ్యవహరించడం సరికాదు. సెంటిమెంటును రెచ్చగొట్టడం.. రాజకీయ పబ్బం గడుపుకోవడం మీకు అలవాటైన వ్యవహారమే.మీరు రాజకీయంగా బలహీనంగా ఉన్నప్పుడు.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెంటిమెంట్ రాజేసి రాజకీయం చేసే మీ నైజం అందరికీ తెలిసిందే.కాళేశ్వరానికి అనుమతులు లేవని లోకేష్ మాట్లాడ లేదు హరీష్ రావు పూర్తి స్థాయి అనుమతులు రాకుండానే కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించారని మాత్రమే గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును మేమేనాడూ వ్యతిరేకించ లేదు. పైగా ఎగువన ప్రాజెక్టులు కట్టుకున్నా.. మాకెంలాంటి అభ్యంతరం లేదనే కదా మా ముఖ్యమంత్రి చెబుతున్నారు. లోకేష్ ను ఉద్దేశించి మీ కామెంట్లు చూస్తుంటే మీ బాధ బనకచర్ల గురించి కాదని మద్యం చిక్కుల్లో చిక్కుకున్న మీ మిత్రుడు జగన్ మోహన్ రెడ్డి గురించి అని అర్థం అవుతుంది. బనకచర్ల ప్రాజెక్టు వల్ల కేవలం ఏపీకే కాదు.. తెలంగాణకు మేలు జరుగుతుంది అది గుర్తించి మాట్లాడాలని హరీష్ రావుకు గౌని శ్రీనివాసులు హితవు పలికారు.

## జనసేన పార్టీ నియోజకవర్గ మీడియా ప్రతినిధిగా గిండి సతీష్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం మీడియా ప్రతినిధిగా గిండి సతీష్ కుమార్ నియమితులయ్యారు.దీనితో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గిండి సతీష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ మీడియా ప్రతినిధిగా నియమించిన జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నియోజకవర్గ ఇన్చార్జి,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.నియోజకవర్గంలో మీడియా వేదికగా జనసేన గళం వినిపించి పార్టీ ప్రతిష్టను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.



## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని నిరసన

**గూడూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శాంతినగర్‌లోని ఒకటో వార్డు సచివాలయం వద్ద అదాని స్మార్ట్ మీటర్లు ను రద్దు చేయాలని సి.పి.ఎం నాయకులు నిరసన తెలియజేశారు. మంగళవారం ఉదయం సిపియం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు స్మార్ట్ మీటర్లు వల్ల విద్యుత్ బిల్లులు భారంగా మారాయని అదానికి కోట్లు కూడ పెట్టేందుకే స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని స్మార్ట్ మీటర్లు బిగింపు వ్యతిరేకంగా విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఆగస్టు 11వ తేదీ ఆదాని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.పి.యం నాయకులు టి.వెంకట రామిరెడ్డి, కెవిపిఎస్ ఎంబేటి చంద్రయ్య, అడపాల ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘం,పుట్టా శంకరయ్య. గండి కోట మధు,బి.చంద్రయ్య, పామంజి మణి, ఏ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లును రద్దు చేయాలని సీపీఎం ధర్నా

**నగరి, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్ల పేరిట అదానీకి దోచి పెట్టాలనుకుంటున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని విడనాడాలని సీపీఎం పార్టీ స్థానిక నగరి విద్యుత్ శాఖ ఏడీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సీఐటీయూ నగరి శాఖాకార్యదర్శి ఏ.ఎస్.పెరుమాళ్ అధ్యక్షతన ధర్నా చేపట్టారు...ముందుగా అదానీ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని,పెంచిన ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం సిఐటియు తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు.వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తుంటే ఆనాటి టీడీపీ ప్రధాన కార్యదర్శి,నేటి విద్యాశాఖ మంత్రి.నారా. లోకేష్ బలవంతంగా ఎవరైనా స్మార్ట్ మీటర్లను తీసుకు వస్తే పగలగొట్టండి అని మాట్లాడి,ఇప్పుడు అదానీ స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగిస్తుంటే చోద్యం చూడడం శోచనీయమని ముందే ట్రూ అప్ ఛార్జీలాంటు దాదాపు 15 వేల కోట్లు ను గత 36 నెలలుగా సామాన్య ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేస్తూ ప్రజల ఉసురు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. తక్షణమే ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయడంతో పాటు,అదానీ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28న విద్యుత్ అమర వీరుల సంస్మరణ దినం తరువాత కార్యాచరణ రచించి రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మరమగ్గ కార్మికుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు. పెరుమాళ్, సీపీఎం పార్టీ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు.వెంకటేష్ లతో పాటు పార్టీ నాయకులు.షణ్ముఘం,జగదీష్, మైలు స్వామి, తంగరాజు, మురుగేసన్, బాబు,అరుణ్, జ్యోతి, అయ్యపన్ ,సందీప్, గోపి, నారాయణ స్వామి, ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ 24వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపు

**నగరి, మేజర్ న్యూస్:** నగరి లో జరుగు చిత్తూరు జిల్లా సిపిఐ 24వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నగరి మున్సిపాలిటీ 9వ వార్డులో ఇంటింటికి కరపత్రాలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా 9వ వార్డులో అవార్డు నాయకులు మహేంద్ర ముత్తు సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ పార్టీ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నా.సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ సిపిఐ వంద సంవత్సరాలు జరుపుకుంటున్న సందర్భంగా నగరి లో పార్టీ జిల్లా మహాసభలో నిర్వహించడాన్ని ఆనందంగా ఉందని అదేవిధంగా నిరంతరం ప్రజా సమస్యలను గుర్తిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాల పరిష్కారమని ప్రజలందరూ తమ సమస్యల పరిష్కారానికి ఐకపోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా 9 వ వార్డు కమిటీ నాయకులు యేసయ్య మహేంద్ర ముత్తు రాజ వేలు సురేష్ క్రాంతి కుప్పయ్య మేరీ నందిని సెల్వి కుందేమ్మ చిరంజీవి కొట్టియమ్మ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ఒడిశా గవర్నర్ కు జ్ఞాపికతో సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబును ఏబిఆర్ఎస్ఎం, ఎస్వీయు అధ్యాపకులు డాక్టర్ ఎన్.బాలసుబ్రమణ్యం జ్ఞాపకతో సత్కరించారు. ఈ మేరకు మంగళవారం జాతీయ సంస్కృత వర్సిటీలో గవర్నర్ను మర్యాదపూర్వకంగా ఆయన కలిసి శ్రీవారి చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ ప్రొఫెసర్‌గా ప్రసిద్ధిగాంచిన ఒడిశా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబును విఐటీ కళాశాలలో కలసి జాతీయ సదస్సు గురించి గవర్నర్‌కు సుబ్రహ్మణ్యం వివరించారు.

## ఎస్వీయూలో నీటి సమస్యను పరిష్కరించండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వియూ లోని బాలికల ప్రిమిసెస్ 1 హాస్టల్ నీటి సమస్యను పరిష్కరించాలని పిడిఎస్ఓ ఆధ్వర్యంలో విద్యార్థులు విసి అప్పారావును కలిసి వినతి పత్రం అందజేశారు. పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆర్. ఆష మాట్లాడుతూ ఎస్వియు బాలికల ప్రిమిసెస్-1 హాస్టల్లో నీటి కొరత కారణంగా బాలికలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. నిత్యం ఇదే విధంగా నీటి సమస్య రావడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవద్దు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వందలాది మంది విద్యార్థినీలు ఉన్న హాస్టల్లో రెండు రోజులకు ఒకసారి కూడా నీరు అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా నీరు అందలేదని అర్థం కాక అడిగితే మోటర్ చెడిపోయిందని పదేపదే ఈ కారణాన్ని వార్డెన్లు చెబుతున్నారని మండిపడ్డారు. బాలికలు ఉన్నచోట నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని విసిని కోరారు. 24 గంటలు నీరు అందుబాటులో ఉండేలా హాస్టల్లో చర్యలు తీసుకోవాలని రిజిస్టర్ కు విజ్ఞప్తి చేశారు. బాలికల ఇబ్బందులను అర్థం చేసుకొని త్వరగా నీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు స్రవంతి, బాలాజీ, అజయ్, హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైరు తగిలిపాడి ఆవు మృతి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఏతురు పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి మౌనిక కుటుంబానికి చెందిన పాడి ఆవు మేత మేయడానికి ట్రాన్స్ఫార్మర్ పక్కనుండిమంగళవారంతీసుకువెళ్తుండగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్ కుకరెంటు సప్లై కావడంతో మృతి చెందింది.

## జీవో నెంబర్ 77 రద్దు చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ పలమనేరు పట్టణ నూతన కమిటీ ఎన్నిక



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక పలమనేరు పట్టణం లోని ఒక కళాశాలలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ పలమనేరు పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సమితి సభ్యులు మున్నాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేసి పేద విద్యార్థులకు పీజీవిద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.పలమనేరు నియోజకవర్గంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్స్లో నెలకొన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. అనంతరం మునుపు ఏ.ఐ.ఎస్.ఎఫ్ పలమనేరు నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేస్తున్న షేక్ బాబుని ఏ.ఐ.ఎస్.ఎఫ్ నుండి తొలగిస్తూ నూతన కమిటీ పట్టణ అధ్యక్షులుగా భరత్, కార్యదర్శిగా శిరీష,ఉపాధ్యక్షులుగా మౌనిక, వరలక్ష్మి,రాఘవేంద్ర సహాయ కార్యదర్శిగా వినయ్, హరీష్, దివ్య, కోశాధికారిగా జుబియా, గర్ల్స్ కన్వీనర్ గా సమీనా గర్ల్స్ కొకన్వీనర్ గా జాస్మిన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌకదుకాణం తనిఖీ చేసిన ఆహార భద్రత కమీషన్ సభ్యురాలు



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యురాలు గంజిమాల దేవి మంగళవారం సాయంత్రం పెద్ద పంజాణి మండలం బసవరాజుకండ్రిగ గ్రామంలోని ప్రభుత్వ చౌక దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు నెలకు సంబంధించి చౌక దుకాణానికి ప్రభుత్వం నుండి వచ్చిన బియ్యం, చక్కెర, డీలర్ కార్డుదారులకు పంపిణీ చేసిన బియ్యం, చక్కెర, చౌక దుకాణంలో మిగిలిన బియ్యం, చక్కెర రిపోర్టర్లను పరిశీలించారు. చౌక దుకాణం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసి, డీలర్ ఉమారాణికి పలు సూచనలు చేశారుసారు. అనంతరం పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ డీఎస్ఓ శంకరన్, డీఎస్ఓ డిటి శ్యాం ప్రసాద్ రెడ్డి, పెద్దపంజాణి ఇన్చార్జి తహశీల్దార్ రమేష్, మండల వైద్యాధికారి డాక్టర్ మురళి, వీఆర్వో శివ తదితరులు పాల్గొన్నారు.

## రండి, టీ తాగుతూ మాట్లాడుకుందాం.. ఉద్యోగుల సమస్యలపై చర్చ



**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని రీజనల్ ట్రైనింగ్ స్టాటిస్టిక్స్ సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పిలుపు మేరకు, మంగళవారం, తిరుపతి నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద రండి, టీ తాగుతూ మాట్లాడుకుందాం" అనే చర్చా కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీపతి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ సూచించిన ముఖ్యాంశాలను వెల్లడించారు. ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బాకీ వేతనాలు, పింఛన్ బకాయిలు చెల్లించలేని ఆర్థిక స్థితిలో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గించేందుకు, సంబంధిత ఆర్థిక ప్రయోజనాలను ఉద్యోగుల సర్వీసురిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలను ప్రత్యేక బాండ్లు జారీ చేసి పరిష్కరించాలి .ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు, సర్కారు రేటుకు గృహ స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణ రుణాలు అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఇది ఉద్యోగులకే కాకుండా ప్రభుత్వానికి కూడా లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీపతి,శ్యాం కుమార్, బాలాజీ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి ,జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ,విఆర్వో అసోసియేషన్ నాయకులు చంగల్ రాయులు, ఏ ఎస్ ఓ మధు, కిరణ్ దుర్గాప్రసాద్, అరుణమ్మ ,మాధవరావు ,లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## నీరునిల్వ లేకుండా మురికి కాలువలు శుభ్రం: కమిషనర్






**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మునిసిపాలిటీలో మురుగు కాలువలలో మురికికాలువల్లో నీరు నిల్వ ఉండకుండా పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ప్రత్యేక యంత్రాలతో చాలా కాలంగా పూడుకుపోయిన వ్యర్థాలను తొలగించి, మురికికాలువల్లో నీరు నిల్వ ఉండకుండా తొలగించి పారిశుద్ధ్య పనులును చేపట్టారు. అంటురోగాల బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరి అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

## ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాళ్ళబుదుగురు 2 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతను సూపర్వైజర్ సుగుణ వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ వెంకటమ్మ ఉపాధ్యాయురాలు హేమావతి అంగన్వాడీ టీచర్ కళావతి,శకుంతల పాల్గొన్నారు.

## బిసిలు అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

### -డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతులు మీదుగా పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా సాధికారత సాధించిన బిసిలు అభ్యున్నతే టిడిపి లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. గీత కులాలు ఆర్థిక ప్రగతి లక్ష్యంగా వారికి మద్యం షాపుల్లో రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటూ... రాష్ట్రంలో యాత, గౌడ్, ఈడిగ, గౌడ , గామల్ల, కలాలీ, గౌండ్ల, శ్రీశయన, శెగిడి, శెట్టిబలిజ కులాలకు మొత్తం 335 మద్యం దుకాణాలను (10 శాతం) కేటాయించింది కూటమి ప్రభుత్వం. ఇప్పుడు బార్లలో కూడా 10 శాతం కేటాయించేందుకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు,లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 7వ తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నారని, ఈ పథకంలో చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్లూమ్ మగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితం అని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్ని కష్టాల్లో ఉన్నా,ఆ కష్టాలు తన వరకే పరిమితం అని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండేలా చూడటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆర్థిక కష్టాలు ప్రజల దరి చేరకుండా చూసుకునే బాధ్యత తమది అని, అన్నదాత సుఖీభవ, దీపం, తల్లికి వందనం, అన్న క్యాంటీన్, పెన్షన్ల పెంపు, మత్స్యకారుల సేవలో.. ఇలా అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజలు చేత మన్ననలను పొందుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, మునిరాజా యాదవ్, వజ్రం కిషోర్. గాజుల భగత్, బీమాల భాస్కర్, మణి, సంజాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తి, మురళీ నాయుడు, సులేమాన్, శివ, చంద్రమౌళి, సిరాజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ చట్టం 2007పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**– ఆర్‌డీఓ అధ్యక్షతన ట్రిబ్యునల్ – డిఆర్ఓ నరసింహులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు, వయోవృద్ధుల, సంక్షేమ చట్టం, 2007 విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్ఓ నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007, ట్రాన్స్ జెండర్ హక్కుల చట్టం 2019 అమలపై ఒక్క రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ ట్రాన్స్ జెండర్‌ల సంక్షేమ శాఖ ఏ డి వినోద్, పీడీ ఐసీడీస్ వసంత, యూనివర్సిటీ రిటైడ్ అసోసియేట్ ప్రొఫెస్సార్ ఆదినారాయణ రెడ్డి మరియు పాస్ సెక్రటరీ బాలకృష్ణ మూర్తి, తదితరులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల మధ్య సఖ్యత లేని కారణంగా వారి మధ్య వివాదాలు తలెత్తుతున్నాయన్నారు. ఎవరైనా సీనియర్ సిటిజన్ తన స్వంత సంపాదన నుంచి లేదా అతని స్వంత ఆస్తి నుంచి తనను తాను కాపాడుకోలేక పోయినప్పుడు ప్రాథమికంగా ఆర్ డి ఓ అధ్యక్షతన ఉన్న ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయవక్చునని, ఆర్ డి ఓ ద్వారా నోటీసులు అందించి విచారణ చేసి సమస్యను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుందని, సామరస్యంగా పరిష్కారం కాని సమస్యలకు చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వృద్ధులు లేక తల్లిదండ్రులు వారు పొందాల్సిన హక్కులకు భంగం వాటినట్లయితే సబ్ డివిజనల్ పరిధిలో సివిల్ కోర్టుతో సమానమైన అధికారాలు గల ఆర్ డి ఓ పరిధిలో ట్రిబ్యునల్ లో దరఖాస్తు దాఖలు చేయవచ్చని, స్వయంగా దరఖాస్తు చేయలేని పరిస్థితిలో ఉన్నట్లయితే రిజిస్టర్డ్ సంస్థల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు యూనివర్సిటీ రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెస్సార్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ హక్కుల చట్టం 2019 ద్వారా ట్రాన్స్ జెండర్ లకు హక్కులు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని అమలు చేయడంలో జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ట్రాన్స్ జెండర్ లను సమాజిక లింగ వివక్షత నుండి కాపాడాల్సిన భాధ్యత ఉందన్నారు.



## లయన్స్ క్లబ్ వారిచే బేబికిట్ల పంపిణీ

**వి.కోట, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండల పరిధిలో అనేక సమాజసేవా కార్యక్రమాలు చేస్తున్న అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలోని మాతృమూర్తులకు బేబికిట్లను పంపిణీ చేసింది. ప్రతినెలా 5వ తేదీన యథాతథంగా క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగే ఈ సేవా కార్యక్రమం మంగళవారం ఉదయం ఉత్సాహంగా పూర్తయింది. క్లబ్ అధ్యక్షుడు డా.ఏకే తమీమ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరికి సేవాభావం చిన్నప్పటి నుంచే అలవడాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వాసుపత్రిలో పుట్టే చిన్నపిల్లలకు ప్రతినెలా ఉచితంగా బేబికిట్లు ,అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్లబ్ సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రేష్ యాదవ్ ,కోశాధికారి సాదత్ , వైస్ ప్రెసిడెంట్,లోకేష్ ,లాబురం,మురుగేష్, హరినాథ్,రమేష్, తీర్థంకర్ పాల్గొన్నారు.

## చినబాబు ఆధ్వర్యంలో నోటుపుస్తకాల పంపిణీ



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, తిరుపతి రుయా ఆసుపత్రి అభివృధి కమిటీ మాజీ వర్కింగ్ చైర్మన్ చినబాబు ఆధ్వర్యంలో కమ్మపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్ లు,తదితర విద్యాసామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చినబాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్యన నిర్మితమవుతుందన్న విజ్ఞుల మాటను సార్థకం చేయాల్సిన బాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయుల మీద ఉందని విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని గొప్ప సంకల్పాన్ని ఎంచుకుని దేశ భవిష్యత్తుకు ఉత్తమ వారసులుగా ఎదగాలని పిల్లల్ని ఉద్దేశించి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ నాయుడు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ దేవరాజులు, స్థానికులు ఉమానాయుడు, కిషోర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాను, ఉపాధ్యాయుడు ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మున్సిపల్ కార్మికులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ శాఖలో పనిచేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ వేతనాలు ప్రభుత్వం పెంచడాన్ని హర్షిస్తూ స్థానిక మున్సిపల్ కార్మికులు మంగళవారం ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని కలసి సన్మానించారు. ఆ మేరకు పట్టణంలోని టీడీపీ కార్యాలయం లో ఆయన్ను కలసిన వారు శాలువలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. వేతనాలను పెంచాలని తాము చేపట్టిన ఆందోళనలను గుర్తించి ప్రభుత్వం వేతనా లను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకమని మా విధులను మరింత మెరుగ్గా నిర్వహించి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ నాయకులు ప్రసాద్, రాజా, చిన్నీ, మురుగేష్, రాజేష్, వెంకటేష్, జీవా, షహరా భాను, భార్గవి, తులసి, అణుబు, తదితరులున్నారు.

## జర్నలిస్టుల డిమాండ్స్ డే - ఎమ్మార్వోకు వినతి పత్రం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న జర్నలిస్టుల ఫోరం డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా పుత్తూరు వర్కింగ్ జర్నలిస్టులు మంగళవారం ఎమ్మార్వో వెంకటేశ్వర్లను కలిసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం సమాచార శాఖ, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగం ఏర్పాటు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర రాష్ట్రాల మాదిరిగా పాత్రికేయ పెన్షన్ పథకాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించాలని, 2016లో ప్రవేశపెట్టిన ప్రమాద బీమాపథకాన్నిపునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు హామీని నిలబెట్టుకోవాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. పాత అక్రెడిటేషన్ల గడువు పొడిగింపులు నిలిపివేసి, రాష్ట్రవ్యాప్తంగా కొత్త అక్రెడిటేషన్లు జారీ చేయాలని, అక్రెడిటేషన్ కమిటీల్లో యూనియన్లకు ప్రతినిధ్యం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు

**టీటీడీ ఆలయాల్లో 'సౌభాగ్యం' కార్యక్రమం**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** ఆగస్టు 8వ తేది వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. భక్తులు అమ్మవారి దర్శనాన్ని సౌకర్యవంతంగా పొందేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా తిరుచానూరు ఆలయం పరిధిలో ప్రత్యేక క్యూ లైన్లు, భక్తులకు అన్నప్రసాదం, తాగునీటి సరఫరా, శోభాయమానంగా విద్యుద్దీపాల అలంకరణలు, పుష్పాలంకరణ, పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఆస్థాన మండపంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించబడుతుంది. భక్తులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఆలయం పరిధిలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించను న్నారు. అదే రోజు సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై మాడ వీధులలో విహరిస్తారు. ఈ శోభాయాత్ర భక్తులను కనువిందు చేయనుంది.





**టిటిడి ఆలయాల్లో సౌభాగ్యం:**

మహిళా భక్తులకు 'సౌభాగ్యం' కార్యక్రమం ద్వారా అమ్మవారి అనుగ్రహం అందేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా, రెండు తెలుగు రాష్ట్రాల్లోని 51 టీటీడీ స్థానిక ఆలయాల్లో నిర్వహించే 'సౌభాగ్యం' కార్యక్రమం ద్వారా మహిళా భక్తులకు అక్షింతలు, పసుపు దారాలు, కుంకుమ, కంకణాలు, శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తకం, గాజులు వంటి పవిత్ర సామగ్రిని పంపిణీ చేయనున్నారు. టీటీడీ ఆలయాల్లో అధికారులు, సిబ్బంది ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యం

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం కచ్చపి ఆడిటోరియం మహిళా సంఘాలలోని స్టార్ పెర్ఫార్మర్ మహిళలకు లీప్ (లివహుడ్ ఎన్హాన్స్మెంట్ అండ్ ఆస్పిరింగ్ ఇంట్రెప్రెనేర్స్ ప్రోగ్రాం – లీప్) ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒక కుటుంబం – ఒక వ్యాపారస్థుడు అనే నినాదంతో ప్రతి మహిళా సంఘంలో ఒకరిని వ్యాపారస్థుడిని చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే మెప్మా ఎస్.ఎం.ఈ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. పట్టణాల్లో స్వయం సహాయక సంఘాలలో అత్యున్నత ప్రమాణాలతో వ్యాపారం చేస్తున్న వారిని స్టార్ పెర్ఫార్మర్స్‌గా గుర్తించడం జరిగిందని అన్నారు. వీరి వ్యాపారం మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవసరమైన అవకాశాలు, నైపుణ్యాలను తెలిపిందుకు ఇలాంటి కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని అన్నారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రిటైల్, టెక్స్‌టైల్స్, ఫుడ్, బ్యూటీ వెల్‌నెస్, ఫర్నిచర్ వుడ్ ప్రొడక్ట్స్ వంటి వాటిలో మహిళా వ్యాపారవేత్తలకు స్థానిక స్థాయి నుండి గ్లోబల్ స్థాయికి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి ఆచరణాత్మక నైపుణ్యాలు, సెక్టార్–నిర్దిష్ట చర్చలు, నిపుణుల మెంటర్‌షిప్ అందించబడుతుందని తెలిపారు. అలాగే ఉద్యమ్ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్, కంప్లయ న్సెస్, నాణ్యత ప్యాకేజింగ్, డిజిటల్ టూల్స్, మార్కెట్ యాక్సెస్ (ఆన్‌లైన్ ఆఫ్‌లైన్), ఐ పి ఆర్ రిజిస్ట్రేషన్, బ్యాంకింగ్ సపోర్ట్ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హెల్ప్ డెస్క్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.యు.ఎల్.ఎం. డైరెక్టర్ సునీల్ కుమార్ యాదవ్ మహిళలతో ముఖాముఖి చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. లీప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భవ్య శర్మ, ప్రాజెక్ట్ హెడ్ షీలా శ్రీనివాస్ లు ప్రాజెక్టులు, దరఖాస్తు చేసుకునే విధానం తదితర వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, పథక సంచాలకులు రాఘవ రెడ్డి, సి.ఎం.ఎం.లు కృష్ణవేణి, సోమ కుమార్, లతో పాటు మహిళలు పాల్గొన్నారు. స్టార్ పెర్ఫార్మర్లకు సర్టిఫికెట్స్ అందజేశారు.





## అశ్వ వాహనంపై ద్రౌపది దేవి ఊరేగింపు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు పట్టణంలో శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి అశ్వ వాహనంపై అమ్మవారు భక్తులకు అలౌకిక దర్శనం ఇచ్చారు. పట్టణ వీధులంతా నారికేళ, కర్పూరని రాజనాలతో భక్తుల పూజలతో మోగి పోయింది. భక్తులు అమ్మవారి దివ్య రూపాన్ని దర్శించుకుని ఆనంద భాష్పాలు కార్చారు. ఉదయం మంచినీళ్ల గుంట నుండి గేరిగ ఊరేగింపుతో ఆలయంలో అభిషేకం, విశేష అలంకరణతో ప్రత్యేక దర్శనం భక్తులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం మహాభారత హరికథ గానం, భరతనాట్యం కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. బెస్త సంఘం ఆధ్వర్యంలో అశ్వ వాహన ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఉదయం పల్లకి సేవ, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణ లేపాకం చిరంజీవ చారి సుబ్రమణ్యం ఆచారి కుటుంబం నిర్వహించగా, రాత్రి 9 గంటలకు ఏకాంత సేవ కేసి మధుబాబు కుటుంబం చేపట్టారు. పట్టణ భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవ వైభవాన్ని ఆస్వాదించారు.

## తాగి నీటి సమస్య లేకుండా పరిష్కారం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురంలో తాగు నీటి సమస్యతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక చొరవతో నీటి పైపులు బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సీఎం చంద్రబాబుతో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాప నాయుడుపేట ధర్మరాజుల స్వామి ఉత్సవాలకు తుడా చైర్మన్ కు ఆహ్వానం



ఏర్పేడు మేజర్ న్యూస్ : ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట శ్రీ ధర్మ రాజులు స్వామి బ్రహ్మోత్సవం ఆహ్వాన పత్రికను తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి ఆహ్వానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణప్ప మొదలి, రవి కుమార్, అర్జున్ బాబు, రోశయ్య, మొహన్ రెడ్డి పాల్గున్నారు.

## మహిళల భద్రత సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: సిఐ

**సూళ్ళూరుపేట మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్ పెక్టర్ మురళి క్రిష్ణ విధి నిర్వాహణలో భాగంగా మంగళ వారం సూళ్ళూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రతి భ జూనియర్ కళాశాల లో విద్యార్థి ని విద్యార్థులకు మహిళ ల భద్రత, సైబర్ నేరాలు, మారక ద్రవ్యాలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ. మురళి క్రిష్ణ మాట్లాడుతూ చదువు కునే వయస్సు లో కష్టంగా కాకుండ ఇష్టంగా చదువు కోవాలన్నారు. మిమ్మలను ప్రయోజకులను చేయాలన్న మంచి ఉద్యేశంతో వారు కష్ట పడి సంపాదించి మీకు కావలసిన బుక్స్, పీజులు, కట్టి మీ మీద ఉన్న నమ్మకం తో చదివిస్తున్నారు.మీ తల్లి తండ్రుల ఆశ యాలను ఒమ్ము చేయ కుండ వారికి పేరు ప్రతిష్టలు పెంచాలన్నారు. చదువు కునే వయసు లో చెడు అలవాట్లుకు బానిసలు కాకుండ ఉండాలన్నారు. మీ చుట్టు కొంత మీకు తెలియని వ్యక్తులు తిరుగుతుంటారు. వారిని గుర్తించి పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. అంతే కాకుండ సూళ్లూరుపేట మండల ఫరిధిలోని మంగళం పాడు పంచాయితీలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూలో చదువు తున్న విద్యార్థులకు కూడ మహిళల భద్రత, సైబర్ మోసాలపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట సర్కిల్ ఫరిధి లోని ఏ. ఎసైలు. శ్రీ. కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ద్రౌపది దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన

# ఎమ్మెల్యే గాలి భాను, మాజీ మంత్రి ఆర్కె రోజా

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పట్టు వస్త్రాలు సారెను సమర్పించారు. శ్రీ కామాక్షి సమేత సదాశివేశ్వరాలయం నందు కృష్ణుడు మందిరం నుంచి ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వారి దేవాలయం దగ్గరకు పట్టు వస్త్రాలు సారెను ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలో శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి రోజా బజార్ వీధిలోని పిల్లయార్ వినాయక గుడి వీధి దగ్గర నుండి ఊరేగింపుగా శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజులు బ్రహ్మోత్సవాలకు అంగరంగ వైభవంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ నిర్వహకులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అమ్మవారి కానుకలు సమర్పించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు రాబట్టండి

### – విద్యాశాఖ అధికారి శంకరయ్య

**పెళ్లకూరు మేజర్న్యూస్:** ప్రాథమిక పాఠశాల లలో విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయా లని మండల విద్యాశాఖ అధికారి ఎం శంకరయ్య తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన పలు పాఠశాలను తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు వినడం చదవడం రాయడం, నిజజీవితంలో వాటిని వియోగించుకోవడం తదితర సామర్థ్యాల పైన, అలాగే మెరుగైన నైపుణ్యాల పైన ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచన చేయడం జరిగింది. త్వరలో జరుగునున్న పరీక్షల లోపల



సిలబస్ కంప్లీట్ చేయాలని, అలాగే వాటి ఫలితాలను స్టూడెంట్స్ అసెస్మెంట్ బుక్లెట్ నందు నమోదు చేయాలని తెలిపారు.బియ్యం భూషణ్ – ఎం డి ఎం అమలు తీరును పరిశీలించడాని రాష్ట్ర పరిశీలకులు, దేవీ విచ్చేసిన సందర్భంగా పాఠశాల పరిసరాలు , అలాగే వంట సరుకుల భద్రపరచు గదిని, వంట చేయు గదిని, వంట చేయు పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకొని, వంట చేయువారు పరిశు భ్రంగా ఉండేలా, వంట శుచి, శుభ్రత ఉండేలా, మెనూ పాటించేలా ఉండాలని , ప్రధాన ఉపా ధ్యాయులకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. అదేవిధంగా ఎస్. ఆర్. కె విద్యా కానుక కిట్లు , పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందరికీ అందజేసి ఉన్నందున వాటిని సక్రమంగా భద్రపరుచుకోవాలని అందరూ విద్యార్థులు యూనిఫామ్ తో రావాలని తెలియజేశారు. అదేవిధంగా డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ ని గుర్తించి వారిని పాఠశాలలో చేర్చుకునే విధంగా ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుల సహకారంతో కార్యాచరణ చేపట్టాలని తెలిపారు . ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు మంచి పనితీరును కనబరిచి విద్యాభివృద్ధికి, అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దాని ఆధారంగానే పాఠశాలకి స్టార్ గ్రేడ్స్ ని ఇస్తారని తెలిపారు.

## చిత్తూరు వెదురారణ్యం పార్కు ప్రారంభంపై ప్రజల్లో ఆసక్తి....

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు వెల్లూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన "వెదురారణ్యం పార్క్ - 2025" ప్రస్తుతం ప్రజల ఆసక్తికి కేంద్రబిందువైంది. పిల్లల కోసం సృజనాత్మకంగా రూపుదిద్దుకున్న ఈ పార్క్, వన్యప్రాణుల ఆకృతులు, ఆకర్షణీయ చిత్రాలతో అలరారుతుంది.అయితే పార్క్ నిర్మాణం పూర్తయినప్పటికీ, ఇంకా అధికారికంగా ప్రారంభించలేదు.పిల్లలకు ఒక ఆహ్లాదకరమైన విహారంగా మారే ఈ పార్క్ త్వరగా ప్రారంభించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.పార్క్ వద్ద ఏర్పాటు చేసిన గేటు, రెండు వైపులా అద్భుతంగా బొమ్మలు వేసిన గోడలు, లోపల ఉండే గ్రీన్పెర్గోలాలు, చెట్లు, కుర్చీలు,వాకింగ్ ట్రాక్, జిమ్ ,ఆడిటోరియం తదితర చిన్నారుల ఆటపాటల వేదికలు అన్నీ సిద్ధంగా ఉన్నాయి. కానీ అధికార ప్రారంభ వేడుక కోసం నిరీక్షణ కొనసాగుతోంది.ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, ఈ పార్క్ ఎప్పుడెప్పుడు తెరుచుకుంటుందా అని ఎదురు చూస్తున్నారు. స్థానికులు, పెద్దల నుంచి చిన్నవాళ్ల వరకు అందరూ ఇదే కోరుతున్నారు %–% "అధికారులు వెంటనే స్పందించి పార్క్ను ప్రారంభించాలని పిల్లలు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.





## వినాయక చవితి ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలి...

### డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్:** వినాయక చవితి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరగాలంటే అధికారులతో పాటు కింగ్ స్థాయి సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు నగరంలో జరగకుండా ఉండాలంటే కేవలం ఉన్నతాధికారులే కాకుండా కిందిస్థాయి అధికారులు అందరూ సమిష్టిగా సమన్వయంతో బాధ్యత తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే తిరుపతి లో వినాయక చవితి సందర్భంగా వారం పాటు మధ్యపాన నిషేధం చేసి వె పండుగను అంగరంగ వైభావంగా చేసేలాగా అందరూ సహకరించగలరు. వినాయక నిమర్జన కమిటీ కన్వీనర్ తో సహా అన్ని శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ నగరంలో,వినాయక సాగర్ వద్ద ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ప్రతి ప్రభుత్వ శాఖ, ఉత్సవ కమిటీ సమిష్టిగా వినాయక చవితి పండుగను విజయవంతం చేయాలన్నారు.